## ఎస్సీ కార్పొరేషన్ చెక్కు పంపిణీ

**నవతెలంగాణ-రెంజల్**

మండలంలోని సాటాపూర్ గ్రామంలో ఎస్సీ కార్పొరేషన్ ద్వారా వచ్చిన రూ.50వేల చెక్కును స్థానిక సర్పంచ్ ఎకార్‌పాషా లబ్దిదారులకు పసుల కావేరికి బుధవారం అందజేశారు. చెక్కు ఇవ్వడానికి సహకరించిన సీఎం కేసీఆర్, బోధన్ ఎమ్మెల్యే మొహమ్మద్ షకీల్ ఆమీర్, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితకు కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండల ఉపాధ్యక్షులు హాజీ ఖాన్, గ్రామ అధ్యక్షులు భూమేష్, కె.సాయిలు, జి.సంతోష్ తదితరులు పాల్గొన్నారు.



చెక్కు అందజేస్తున్న సర్పంచ్


# నవతెలంగాణ
## నిజామాబాద్-కామారెడ్డి
1
గురువారం 24 ఆగస్టు 2023


## డెంగ్యూతో యువకుడు మృతి

**నవతెలంగాణ-ఎడపల్లి**

ఎడపల్లి మండల కేంద్రానికి చెందిన కేసరి సంపత్ కుమార్ గౌడ్ (21) డెంగ్యూతో బుధవారం ఉదయం మృతి చెందారు. సంపత్ కుమార్ గౌడ్ హైదరాబాద్‌లోని ఓ ప్రైవేట్ సంస్థలో విధులు నిర్వహిస్తున్నాడు. ఈ క్రమంలో డెంగ్యూ వ్యాధి సోకడంతో ప్రయివేటు ఆస్పత్రిలో చికిత్స పొందుతూ బుధవారం మృతిచెందాడు. దీంతో ఎడపల్లిలో విషాదచాయలు అలుముకున్నాయి. అందరితో కలుపుగోలుపుగా ఉండే సంపత్‌కుమార్ మృతిచెందడంతో స్నేహితులు, చుట్టుపక్కల వారు కన్నీరుమున్నీరుగా విలపించారు.







కామారెడ్డిలో..

# 'చందమామంత' సంబురం

- చంద్రయాన్-3 సేఫ్ ల్యాండింగ్ పట్ల సంబురాలు

**నవతెలంగాణ-కమ్మర్‌పల్లి/పెద్దకొడప్‌గల్**

ఇస్రో చేపట్టిన చంద్రయాన్-3 బుధవారం విజయ వతంగా చంద్రుడి దక్షిణ ధ్రువంపై విక్రమ్ ల్యాండర్ ల్యాండ్ కావడంతో జిల్లా వ్యాప్తంగా సంబురాలు మిన్నంటాయి. జయహో భారత్ అంటూ నినాదాలు మారు మ్రోగాయి. చంద్రయాన్-3 ప్రయోగం భారతదేశ ప్రతిష్ట ను చాటి చెప్పడం ద్వారా విద్యార్థులు, ఉపాధ్యా యులు జాతీయ జెండాను చేతబట్టి సంబరాలను చేసుకున్నారు.



**కమ్మర్‌పల్లి :** మండల కేంద్రంలోని కష్ణవేణి, శ్రీ విద్యా సాయి ఉన్నత పాఠశాలల్లో విద్యార్థులు సంబరాలు చేసుకున్నారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు చంద్రయన్ 3 విశిష్టతను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ చిలక గంగ ప్రసాద్, వైస్ ప్రిన్సిపాల్ కుందారం సచిన్, ఉపాధ్యా యులు కమల్, స్రవంతి, మనోజ్ఞ, రమ్య, నాగశ్రీ, రూప శ్రీ, స్వప్న, సాహిన్, పాల్గొన్నారు.

**పెద్దకొడప్‌గల్ :** మండల కేంద్రంలోని యువకులు చంద్రాయన్ 3 విజయ వంతం పై హర్షం వ్యక్త చేస్తూ గాంధీ చౌక్ లో టపాసులు కాల్చుతు సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా యువకులు మాట్లాడుతూ చంద్రాయన్ 3 అంతరిక్షంలో జాబిల్లి పై ఇప్పటి వరకు ఏ దేశం దిగని దక్షణ ధ్రువం పై విక్రం ల్యాండర్ కాలు మోపడం భారత దేశానికే గర్వకారణంగా ఉందని సంతోషం వ్యక్తం చేశారు.



కమ్మర్‌పల్లిలో..



పెద్దకొడప్‌గల్‌లో..

# ఆశాల పని మంత్రులు చేయగలరా..?

- పనిని బట్టి వేతనం తీసుకోవాల్సి వస్తే మంత్రుల, ఎమ్మెల్యేలకంటే ఆశాలకే ఎక్కువ జీతం ఇవ్వాలి
- ఆశాలకు ఫిక్స్‌డ్ సాలరీ ఇవ్వాలి : సీఐటీయూ డిమాండ్

**నవతెలంగాణ-కంఠేశ్వర్**

పనిని బట్టి వేతనం తీసుకోవాల్సి వస్తే ముఖ్యమంత్రి మంత్రులు ఎమ్మెల్యేల కంటే ఆశ వర్కర్లకే ఎక్కువ జీతం ఇవ్వాలని ఆశ వర్కర్లు చేసే పని ప్రభుత్వంలో ఉన్న మంత్రులు ఎవరైనా ఒక్కరైనా చేయగలరా అని మంత్రివర్గానికి సీఐటీయూ జిల్లా కార్యదర్శి నూర్జహాన్ సూటిగా ప్రశ్నించారు. రాష్ట్రంలో కరోనా లాంటి విపత్కర పరిస్థితుల్లో పని చేసిన ఆశా వర్కర్ల పట్ల రాష్ట్ర ప్రభుత్వం తీవ్ర వివక్ష ప్రదర్శిస్తూ, పనిని బట్టి పారితోషకం ఇస్తున్నారని, అట్లా పనిని బట్టి వేతనం తీసుకోవాల్సి వస్తే మంత్రి వర్గం లో ఉన్న వారందరి కంటే ఎక్కువ వేతనాలు ఆశా వర్కర్లుకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. బుధవారం తెలంగాణా ఆశా వర్కర్లు యూనియన్, సిఐటియు రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఖానాపూర్ చౌరస్తా నుండి కొత్త కలెక్టర్ కార్యాలయం వరకు భారీ ప్రదర్శన నిర్వహించారు. ప్రదర్శన అనంతరం నూర్జహాన్ మాట్లాడుతూ.. ఉదయాన్నే 7 గంటల మొదలు రాత్రి 7 గంటల వరకు గ్రామాల్లో పిహెచ్సిలలో ప్రజల ఆరోగ్యాలతో పట్ల అత్యంత బాధ్యతగా ఆశా వర్కర్లు పని చేస్తున్నారని అన్నారు.









ర్యాలీగా కలెక్టరేట్‌కు తరలుతున్న ఆశాలు, సీఐటీయూ నాయకులు.. కలెక్టరేట్ ఎదుట ధర్నా చేపట్టి నినాదాలు చేస్తున్న ఆశాలు, నాయకులు

తీవ్రమైన పని భారం ఉన్నప్పటికీ ప్రభుత్వం పని భారాన్ని తగ్గించడం కానీ,ఆంధ్ర ప్రదేశ్ లో మాదిరిగా ఆశా వర్కర్లు కి ఫిక్స్ డ్ వేతనం నిర్ణయించడం కానీ చేయడం లేదన్నారు. పనిని బట్టి పారితోషకం విధానం స్థానం లో నెలకు 18 వేల రూపాయలు ఫిక్స్ డ్ వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ధనిక రాష్ట్రం అని చెప్పుకునే బి.ఆర్.ఎస్ పాలకులకు క్షేత్ర స్థాయిలో కష్టపడి పని చేసే ఆశాలకు వేతనాలను నిర్ణయించడం లో ఎందుకు అలసత్వాన్ని ప్రదర్శిస్తున్నారని ప్రశ్నించారు. ఆశా డే రోజున మహిళలుగా ఉన్న ఆశా వర్కర్లు కి టాయిలెట్స్ సౌకర్యం,డ్రస్ మార్చుకునే సౌకర్యం లేక అనేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. రెండవ ఏఎన్ఎం ట్రైనింగ్ తీసుకున్న ఆశా వర్కర్లు ని ఏఎన్ఎం లుగా రిక్రూట్మెంట్ లో తగిన వేయిటేజ్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. పారితోషకం లేని అదనపు పనులు ఆశా వర్కర్లు తో చేయించవద్దని,లెప్రసి సర్వేలో వస్తున్న ఇబ్బందులను పరిష్కరించడానికి ఒక వాలంటీర్ నియర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.2021 జూలై నుండి డిసెంబర్ వరకు ఆరు నెలల పి ఆర్ సి ఏరియర్స్ ని వెంటనే చెల్లించాలని కేంద్రం చెల్లించిన కరోనా రిస్క్ అలవెన్స్ నెలకు వెయ్యి చొప్పున పదహారు నెలల బకాయిలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. ప్రమాద బీమా, పిఎఫ్, ఈఎస్ఐ, సౌకర్యం అమలు చేయాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్ 10 లక్షలు ఇవ్వాలని లేని యెడల రాబోయే రోజుల్లో పెద్ద ఎత్తున ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని ఆమె హెచ్చరించారు. నిజామాబాద్ జిల్లా జేసీ అడిషనల్ కలెక్టర్ యాదిరెడ్డికి సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు గోవర్ధన్, ఆశ యూనియన్ జిల్లా నాయకులు రేణుక, సుకన్య, బాలమణి, రమ రాజమణి, నీలోఫర్, లావణ్య, సుజాత, రేవతి, రేణుక, లలిత భూలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## కూలీలకు కూలీబంధు ఇవ్వాలి

- వ్యవసాయ కార్మిక సంఘం ఉత్తర తెలంగాణ రాజకీయ శిక్షణ తరగతులు ప్రారంభం



జెండా ఆవిష్కరించి నినాదాలు చేస్తున్న నాయకులు

**నవతెలంగాణ-కంఠేశ్వర్**

వ్యవసాయ కార్మిక సంఘం ఉత్తర తెలంగాణ రాజకీయ శిక్షణ తరగతులు స్థానిక బస్వాగార్డెన్‌లో బుధవారం ప్రారంభమైయ్యాయి. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం సీనియర్ నాయకులు భూతం సారంగపాణి జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు లంకా రాఘవులు ప్రారంభ ఉపన్యాసం చేశారు. కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేస్తూ బడ్జెట్ నీ తగ్గించడం హేయమైన చర్యగా అభివర్ణించారు. వ్యకాస నిజామాబాద్ జిల్లా కార్యదర్శి పెద్ది వెంకట్ రాములు మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో కూలీలు అత్యధికంగా ఉన్నారని వారికి రైతుబంధులా కూలి బంధును కెసిఆర్ ప్రభుత్వం ప్రవేశపెట్టాలని అన్నారు. అదేవిధంగా ఐదు సంవత్సరాలకు ఒక్కసారి కనీస వేతన చట్టాన్ని సవరించి కూలీలకు ప్రతి రోజుకు 600 రూపాయల చొప్పున ఇవ్వాలని చట్టం చేయాలని అన్నారు. ఉపాధి హామీ పనులకు వసతులు కల్పించాలి అని అన్నారు. ప్రభుత్వాలు కూలీల సమస్యలు పరిష్కరించాలని లేని యెడల పోరాటాలు ఉధృతం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఉత్తర తెలంగాణ జిల్లా బాధ్యులు నాయకులు పాల్గొన్నారు.

### చంద్రయాన్ 3 వీక్షణకు
## మామిడిపల్లి విద్యార్థి ఎంపిక

**నవతెలంగాణ-ఆర్మూర్**

చంద్రయాన్-3 కీలక ఘట్టం లాంచింగ్ వీక్షణకు నిజామాబాద్ జిల్లాలోని ఆర్మూర్ మున్సిపల్ పరిధిలోని మామిడిపల్లికి చెందిన వెంగనవాసు ఎంపికయ్యారు. కాగా బుధవారం బయలుదేరివెళ్లినట్టు విద్యార్థి తండ్రి వెంగల్ రావు తెలిపారు. బెంగళూరు ఇస్రో కంట్రోల్ సెంటర్ నుండి విద్యార్థికి ఆహ్వానం అందింది. చంద్రమండలంలోని కక్షలోకి చంద్రయాన్-3 ప్రయోగాన్ని ప్రధాని మోడీతో పాటు శాస్త్రవేత్తలు వీక్షించనున్నారు. ఈ వీక్షణకు తెలంగాణ నుండి ఆర్మూర్ పట్టణంలోని పెర్కిట్ మోడల్ స్కూల్ నుండి వెంగన వాసు ఎంపికయ్యారు. ఈ విద్యార్థి గతంలో సైన్స్ ఫెయిర్, ఇన్‌స్పైర్స్, ఇంటింటి ఇన్నోవేటర్ కార్యక్రమాల్లో అత్యంత ప్రతిభ చూపాడు. ఐఐటీ హైదరాబాద్ కేఎల్‌యు యూనివర్సిటీ వారు నిర్వహించిన ఐడియా తాన్ కాంపిటీషన్లో సైన్స్ ప్రాజెక్టులో రెండవ స్థానం పొందాడు. గత నెలలో సైతం అమెరికాకు చెందిన టాల్ స్కాట్స్ వారు నిర్వహించిన అంతర్జాతీయ స్థాయి సైన్సు ఆన్లైన్ పరీక్ష పోటీల్లో అత్యంత ప్రతిభ కనబరిచి ద్వితీయ స్థానం పొందాడు. విద్యార్థి ప్రతిభను గుర్తించిన ఇస్రో వారు వీక్షణకు ఎంపిక చేశారు. తెలంగాణకు చెందిన 30 మంది విద్యార్థులలో అత్యంత ప్రతిభ చూపిన వెంగన్ వాసు-3 వీక్షణకు ఇస్రో అధికారులు ఎంపిక చేయడం విశేషం. మధ్యతరగతి కుటుంబం నుండి వచ్చిన విద్యార్థి అత్యంత ప్రతిభ కనబరచడం హర్షనీయమని విద్యావేత్తలు అన్నారు. తండ్రి వ్యాపారి కాగా, తల్లి గృహిణి.. విద్యార్థి ఎంపికపై పాఠశాల ప్రిన్సిపాల్ ప్రవీణ్ కుమార్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు.



## డెంగ్యూ పట్ల జాగ్రత్తలు తీసుకోవాలి

**నవతెలంగాణ-పెద్దకొడప్‌గల్**

దోమల (డెంగ్యూ) బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని జీపీ సుధీర్ తెలిపారు. బుధవారం మండలంలోని కాటేపల్లి తాండ గ్రామంలో పారిశుధ్య పనులు చేపట్టారు. గత రెండు రోజుల నుంచి గ్రామంలోని మురికి కాలువలను శుభ్రం చేశారు. దోమల నివారణకు దోమల మందు పిచికారీ చేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో పంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.

### చేపల పెంపకంతో
# మహిళలు ఆర్థికంగా ఎదగాలి

**కలెక్టర్ జితేశ్ వి పాటిల్**

**నవతెలంగాణ-కామారెడ్డి**

చేపల పెంపకం చేపట్టి మహిళలు ఆర్థికంగా ఎదగాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. కామారెడ్డి కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో బుధవారం స్వయం సహాయక సంఘాల మహిళలకు జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో చేపల పెంపకం, మార్కెటింగ్, సాంకేతిక అంశాలపై అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. వ్యవసాయంతో పాటు అనుబంధంగా చేపల పెంపకం చేపట్టి మహిళలు లక్షాధికారులు కావాలని తెలిపారు. ఇతర మహిళలకు ఆదర్శంగా ఉండాలని చెప్పారు. సాంకేతిక అంశాలు, మార్కెటింగ్ మెలకువలు నేర్చుకొని ఆర్థికంగా పటిష్టం కావాలని సూచించారు. మహిళల సందేహాలకు అధికారులు సమాధానాలు తెలిపారు. సమావేశంలో డి ఆర్ డి ఓ సాయన్న, అడిషనల్ డి ఆర్ డి ఓ మురళీకృష్ణ, డిపిఎంలు, స్వయం సహాయక సంఘాల మహిళలు పాల్గొన్నారు.



చెక్కు అందజేస్తున్న కలెక్టర్

### దివ్యాంగులకు అండగా ప్రభుత్వం

దివ్యాంగులకు తెలంగాణ ప్రభుత్వం అండగా ఉంటుందని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. కామారెడ్డి కలెక్టరేట్లని సమావేశ మందిరంలో బుధవారం జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ ఆధ్వర్యం లో దివ్యాంగులకు పెంచిన పింఛన్ ఉత్తర్వులను కలెక్టర్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. దివ్యాంగులకు ప్రభుత్వం చేయూతని స్తోందని తెలిపారు. గతంలో రూ. 3016 ఉన్న ఆసరా పింఛన్ ను రూ.4016 ప్రభుత్వం పెంచిందని చెప్పారు. గతంలో కంటే వెయ్యి రూపాయలు పెంచిందని పేర్కొన్నారు. బీడీ టేకేదారులు, ప్యాకర్లకు కొత్తగా ఆసరా పింఛన్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో డిఆర్‌డిఓ సాయన్న, అడిషనల్ డి ఆర్డిఓ మురళీకృష్ణ పాల్గొన్నారు.

# మళ్లీ రాస్తారోకో చేపట్టిన విద్యార్థులు

- సమయానికనుగుణంగా బస్సు సౌకర్యం కల్పించాలని డిమాండ్

**నవతెలంగాణ-బోధన్**

విద్యార్థుల సౌకర్యార్థం సమయానికి బస్సు సౌకర్యం కల్పించాలని కోరుతూ మంగళవారం సాలూర అంతరాష్ట్ర రహదారిపై విద్యార్థులు రాస్తారోకో చేపట్టారు. ఈ సందర్భంగా భారతీయ విద్యార్థి సేన నాయకులు లింగం మాట్లాడుతూ బోధన్ నుంచి వయా సాలూర మీదుగా సుంకిని గ్రామానికి వెళ్లే బస్సు బోధన్ కు తిరిగి వచ్చే క్రమంలో దానిలో విద్యార్థులు ఇబ్బందులు పడుతూ బోధన్ కు రావలసి వస్తుందన్నారు. దాంతో కళాశాలలకు వెళ్లే విద్యార్థులు తరగతులు కోల్పోవాల్సి వస్తుందని అన్నారు. విద్యార్థుల సమస్యను ఆర్టీసీ అధికారులు పట్టించుకోవడం లేదని వారు వచ్చే వరకు నిరసన విరమించమని హెచ్చరించారు. సమాచారం తెలుసుకున్న పోలీసులు, ఆర్టీసీ సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకుని విద్యార్థులకు స్పష్టమైన హామీ ఇవ్వడంతో నిరసన విరమించారు. అనంతరం ఆర్టీసీ సిబ్బందికి వినతిపత్రం అందించారు. గత నాలుగు రోజుల క్రితం ఇదే సమస్యపై విద్యార్థులు రాస్తారోకో నిర్వహించడంతో డీఎం శ్రీనివాస్ ను వివరణ కోరగా గురువారం నుంచి సాలూరలో ఆర్టీసీ ఉద్యోగిని ప్రత్యేకంగా విధులలో నియమించి విద్యార్థులకు ఇబ్బందులు లేకుండా బస్సు సౌకర్యం ఏర్పాటుచేస్తామని ఆయన నవతెలంగాణతో తెలిపారు. ఈ రాస్తారోకో వలన ఇరువైపుల వాహనాలు నిలిచిపోయాయి. ఈ నిరసనలో గణేష్, ఆకాష్, గంగు, విగ్నేష్, మధు, సృజన్, బివిఎస్ నాయకులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



విద్యార్థులను సముదాయిస్తున్న ఆర్టీసీ అధికారులు, పోలీసులు

## నుడా అభివృద్ధికి కృషి చేస్తా

- చైర్మెన్‌గా బాధ్యతలు స్వీకరించిన ఈగ సంజీవరెడ్డి



బాధ్యతలు స్వీకరించిన ఈగ సంజీవ్‌రెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యేలు

**నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ**

నిజామాబాద్ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ (నుడా) అభివృద్ధికి కృషి చేస్తానని చైర్మన్‌గా ఎంపికైన ఈగ సంజీవరెడ్డి అన్నారు. నుడా చైర్మన్‌గా బుధవారం ఆయన బాధ్యతలు స్వీకరించారు. అంతకుముందు బీఆర్ఎస్ నాయకులు బోర్గం గ్రామం నుంచి నుడా కార్యాలయం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. రూరల్, అర్బన్ ఎమ్మెల్యేలు బాజిరెడ్డి గోవర్ధన్, బిగాల గణేశ్ గుప్త ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పజెప్పినందుకు ముఖ్యమంత్రి కేసీఆర్, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత, మంత్రి కేటీఆర్, రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్, అర్బన్ ఎమ్మెల్యే గణేష్ బిగాలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ధర్పల్లి జెడ్పిటిసి బాజిరెడ్డి జగన్, ఐసిడిసిఎంఎస్ చైర్మన్ సాంబార్ మోహన్, బాజిరెడ్డి జగన్, టిఆర్ఎస్ నాయకులు రూరల్ నియోజకవర్గం నాయకులు, జెడ్పిటిసిలు, ఎంపీటీసీలు పాల్గొన్నారు


## సంతలోని అక్రమ కట్టడం కూల్చివేత

**నవతెలంగాణ-నవీపేట్**

మండల కేంద్రంలోని సంత ప్రాంగణంలో దశాబ్ద కాలాలుగా ఉన్న అక్రమ కట్టడాన్ని సర్పంచ్ ఏటీఎస్ శ్రీనివాస్, కార్యదర్శి రవీంద్ర నాయక్ బుధవారం కూల్చివేశారు. సంత ప్రాంగణంలో నడిబొడ్డున ఉన్న అక్రమ కట్టడం వలన క్రయవిక్రయదారులకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. విషయమై పలు ఫిర్యాదులు రావడంతో గత పాలకవర్గాలు ప్రయత్నించినప్పటికీ విఫలమయ్యాయి. దీంతో సర్పంచ్ ఏ టి ఎస్ శ్రీనివాస్ కబ్జాదారుడితో మరోచోట కట్టడం నిర్మించుకునేందుకు పాలకవర్గంతో ఒప్పందం కుదుర్చుకొని నడిబొడ్డున గల కట్టడాన్ని పూర్తిగా తొలగించారు. గత పాలకవర్గాల నిర్లక్ష్యంతో సంత ప్రాంగణం అక్రమ కట్టడాలతో 20 శాతానికి పైగా కబ్జాకు గురికావడంతో రాష్ట్రంలోనే ప్రఖ్యాతిగాంచిన సంత సమస్యగా మారింది. కూల్చివేత పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.



# శృతి మీరుతున్న విమర్శలు



- సమస్యలు, అభివృద్ధిపై కాకుండా వ్యక్తిగత విమర్శలతో దూషణలు
- అసభ్యకరమైన మాటలతో జనంలో చులకనవుతున్న నాయకులు
- విలువలు లేకుండా పోతున్న రాజకీయాలు
- ప్రెస్ మీట్ సమావేశాలలో ఇష్టారీతిగా మాట్లాడుతున్న వైనం

**నవతెలంగాణ-బోధన్**

త్వరలో శాసనసభ ఎన్నికలు సమీపించడంతో రాజకీయ పార్టీలలలో దూషణలపర్వం మొదలైంది. ఎన్నికలకు ఇంకా 2, 3 నెలల సమయం ఉండడంతో అధికార పార్టీల నేతలు, ప్రతిపక్ష పార్టీల నేతలు ఒకరిపై ఒకరు ఘాటు విమర్శలకు పాల్పడుతున్నారు. ఎన్నికల సమరం ఇప్పుడిప్పుడే ప్రారంభమవడంతో ఆయా పార్టీల నాయకులు తాము అభివృద్ధి చేశామంటే తాము చేశామంటూ ప్రెస్ మీట్ ఏర్పాటు చేసి ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకుంటున్నారు. రాజకీయాల పరంగా అభివృద్ధి పనులపై సద్విమర్శలు చేసుకోవలసిన నాయకులు శృతిమించి విమర్శలు చేయడంతో ప్రజలు చీదరించుకునే పరిస్థితులు ఏర్పడ్డాయి. కనీసం ప్రెస్ మీట్ లో తాము ఏం మాట్లాడుతున్నామో కూడా నాయకులు గమనించడం లేదు. నోటికి వచ్చిందే వాగడం, అసభ్యకరంగా విమర్శలు చేయడం చేస్తున్నారు. యూత్ నాయకులు గాని, సీనియర్ నాయకులు గాని అవేవీ పట్టించుకోకుండా విమర్శలు చేసుకోవడంతో జనంలో చులకన అవుతున్నారు.

గౌరవప్రదమైన హోదాలో ఉన్న ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలను ప్రతిపక్ష పార్టీల నాయకులు దిగజారి దూషించడం, అలాగే మాజీ మంత్రిని సైతం అధికార పార్టీ నేతలు హద్దులు మీరి విమర్శించడం వలన రాజకీయాలు అంటే ఇంత ఘోరంగా ఉంటాయంటూ జనం అసహనం వ్యక్తం చేస్తున్నారు. కనీసం హుందాగా ప్రవర్తించే కనీస అవగాహన ఆయా పార్టీల నేతలకు లేకపోవడం జరుగుతుందని విమర్శలు వస్తున్నాయి.

**పోటాపోటీగా ప్రెస్ మీట్ సమావేశాలు....**

బోధన్ నియోజకవర్గంలో ప్రస్తుతం ప్రెస్ మీట్ ల పేరుతో జోరుగా సమావేశాలు జరుగుతున్నాయి. ఈరోజు ఒక పార్టీల వారు సమావేశం ఏర్పాటుచేసి ఎదుటి పార్టీపై విమర్శలు చేస్తే తెల్లవారు మరో పార్టీల నాయకులు సమావేశాలకు సిద్ధమై ఎదురుదాడి విమర్శలకు పాల్పడుతున్నారు. ఈ సమావేశాల్లో ఏదైన అభివృద్ధి కార్యక్రమాలపై మాట్లాడతారేమోనని ఆశించి సమావేశాలకు వెళ్లిన విలేకరులకు భంగపాటు తప్పడం లేదు. అంతేకాకుండా సోషల్ మీడియాలో సైతం ఒకరిపై ఒకరు చేసుకుంటున్న ఘాటు విమర్శల వీడియోలు జోరుగా చక్కర్లు కొడుతున్నాయి. అలాగే వాట్సప్ గ్రూపులలో కొంతమంది చర్చల పేరుతో చేస్తున్న మెసేజ్ లు చిలికి చిలికి గాలివానలా మారి వ్యక్తిగత దూషణలకు దారితీస్తున్నాయి. అసభ్యకరమైన, వ్యక్తిగత విమర్శలు చేస్తున్న వారిని నియంత్రించవలసిన గ్రూపు బాధ్యులు పట్టించుకోవడం లేదని విమర్శలు వస్తున్నాయి. అభివృద్ధిపై, ప్రజా సమస్యలపై చర్చించవలసిన నాయకులు విలేకరుల సమావేశాలలో పరస్పర విమర్శలు చేసుకోవడంతో విలేకరుల సమావేశాలకు వెళ్లడానికి ఇప్పటికే చాలా మంది జర్నలిస్టులు వెనుకడుగు వేస్తున్నారు. రాజకీయ పార్టీల నాయకులు ఇప్పటికైన అసభ్యకరమైన దూషణలు, వ్యక్తిగత విమర్శలు మాని ప్రజా సమస్యలపై, ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధిపై మాట్లాడాలని బోధన్ నియోజకవర్గ ప్రజలు కోరుతున్నారు.

## ప్రధానమంత్రి రాష్ట్రీయ బాల్ పురస్కార్‌కు దరఖాస్తులు ఆహ్వానం

నవతెలంగాణ-కంఠేశ్వర్

ధైర్య సాహసాలను ప్రదర్శించి ఆపదలో ఉన్న బాలబాలికలను రక్షించిన బాలలు 2023 సంవత్సరానికి గాను ప్రధానమంత్రి రాష్ట్రీయ బాల్ పురస్కార్ భారత ప్రభుత్వం ప్రధానం చేయనున్నట్లు జిల్లా సంక్షేమ అధికారి మహిళా శిశువు దివ్యాంగులు, వయోవృద్ధుల శాఖ రసూల్ బి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. నూతన ఆవిష్కరణలు అసాధారణ ప్రతిభాపాటాలు, ఆటలు, సాహిత్యం, సామాజిక సేవ, ధైర్య సాహస కార్యక్రమాలు తదితర అంశాలకు ఈ అవార్డులు ప్రధానం చేస్తారని పేర్కొన్నారు. ఈ అవార్డులకు 18 సంవత్సరాలలోపు ఉన్న బాల బాలికలు అర్హులని తెలిపారు. దరఖాస్తులను వెబ్సైట్ https://awards.gov.inలో ఈనెల 31లోగా దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు.

## ఉచిత వైద్య శిబిరం

నవతెలంగాణ-సిరికొండ

మండల కేంద్రంలో నూతనంగా ప్రారంభించిన హెచ్‌డిఎఫ్‌సి ఎర్గో లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీని బుధవారం ప్రారంభించారు. ప్రజలకు ఇన్సూరెన్స్ ప్రాముఖ్యతను తెలియ పరుస్తూ మెడికవర్ ఆసుపత్రి యాజమాన్యం ఉచితంగా వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. అనంతరం ప్రోప్రయిటర్ మిద్దెల రవీందర్ రెడ్డి మాట్లాడుతూ... ప్రజలు ఆరోగ్యం పట్ల శ్రద్ధ తీసుకోవడం మానేశారని, వైద్యం చేయించుకోవడానికి డబ్బులు లేనివారు ఎందరో ఉన్నారని, వారికోసమే ఈ ఆరోగ్య బీమా కంపెనీ ప్రారంభించామని తెలిపారు. మెడికవర్ ఆసుపత్రి యాజమాన్యం ఉచితంగా రక్త పరీక్షలు, ఈసిజి, బిపి షుగర్ మొదలగు పరీక్షలు నిర్వహించి, ఉచితంగా మందులు అందజేశారని తెలిపారు. కార్యక్రమంలో సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధులపట్ల జాగ్రత్తగా ఉండాలి

- జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సుదర్శనం
- ఆస్పత్రి ఆకస్మికంగా తనిఖీ



సిరికొండ: సిబ్బందితో మాట్లాడుతున్న డీఎంహెచ్‌వో

నవతెలంగాణ-డిచ్‌పల్లి

సీజనల్ వ్యాధుల పట్ల జాగ్రత్తగా ఉంటూ ఉప కేంద్రాలను కూడా సందర్శిస్తూ మందుల కొరత లేకుండా చూడాలని, పాముకాటు, కుక్కకాటు టీకాలు అందుబాటులో ఉంచాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సుదర్శనం అన్నారు. బుధవారం ఇందల్‌వాయి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆయన సందర్శించి పరిశీలించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అందిస్తున్న సేవలపై ఆసుపత్రి వైద్యాధికారి డాక్టర్ సంతోష్‌ను వివరాలు అడిగి తెలుసుకున్నారు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఇన్ పేషెంట్ వార్డును పరిశీలించారు. రోగుల సంఖ్య గురించి ఆరా తీశారు. ఓపిని పెంచాలని, టీబీ. తెమడ, పరీక్ష, కళ్లె పరీక్షల సంఖ్య పెంచాలని ఆదేశించారు. ఆస్పత్రి వైద్యాధికారి, ఆరోగ్య పర్యవేక్షకులు డాక్టర్ సంతోష్ పిహెచ్‌సి పరిధిలో ఉన్న ఉప కేంద్రాలను తరచూ ఆకస్మికంగా సందర్శించాలని సూచించారు. ల్యాబ్ పరీక్షలు సరిగా జరుగుతున్నాయా ? లేవా? అని ల్యాబ్ టెక్నీషియన్ అనితను అడిగి తెలుసుకున్నారు. టీహబ్‌కు రోజు పంపించే రక్త పరీక్షల సంఖ్య చాలా తక్కువగా ఉందని, సంఖ్య పెంచాలని ల్యాబ్ టెక్నీషియన్ కు సూచించారు. మందుల స్టాకు గురించి ఫార్మసిస్టు విజయలక్ష్మిని అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో సిసి మధుకర్, ఆరోగ్య విస్తరణ అధికారి వై.శంకర్, ఆనంద్, స్టాఫ్ నర్స్ సునీత ,ఆరోగ్య పర్యవేక్షకులు అక్బర్ అలీ, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**సిరికొండ:** మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ సుదర్శనం తనిఖీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.... ఆరోగ్య కేంద్రంలో సిబ్బంది విధులు సక్రమంగా నిర్వర్తిస్తున్నారా, లేదా, మరియు సీజనల్ వ్యాధులు ప్రభలుతున్న నేపథ్యంలో తీసుకోవలసిన జాగ్రత్తల గురించి సిబ్బందికి వివరించారు. నివాస ప్రాంతాల్లో నీరు నిలువ లేకుండా జాగ్రత్త పడాలని అన్నారు. గర్భిణీ స్త్రీలు న్యూట్రిషన్ కిట్లు 7, 8వ నెల మధ్యలో అందిస్తున్నామని వినియోగించుకోవాలని కోరారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో యాంటి రాబిస్, యాంటి వీనమ్ ఇంజక్షన్లు అందుబాటులో ఉన్నాయని అన్నారు. కుష్టు వ్యాధి నివారణ కోసం ఇంటింటి సర్వే నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మండల వైద్య అధికారి అరవింద్, మధుకర్, ఆనంతరావు సిబ్బంది పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజనం తనిఖీ



భోజనాన్ని తనిఖీ చేస్తున్న అధికారి

నవతెలంగాణ-ఏర్గట్ల

మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో మెడికల్ ఆఫీసర్ ప్రసన్న ప్రియ మధ్యాహ్నం భోజనాన్ని బుధవారం తనిఖీ చేశారు. భోజనం తయారు చేసే ఏజన్సీకి మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం అందించాలని కోరారు. విద్యార్థులకు వ్యక్తిగత పరిశుభ్రత గురించి తెలిపారు. ప్రతి 15 రోజులకు ఒకసారి తనిఖీ చేయడం జరుగుతుందని హెచ్.ఎం మునిరోద్దీన్ కు తెలిపారు. హెల్త్ సూపరింటెండెంట్ విజయ, హెల్త్ అసిస్టెంట్ పండరీ పాల్గొన్నారు.

## ఓటుహక్కు నమోదచేసుకోవాలి

నవతెలంగాణ-సిరికొండ

18 సంవత్సరాలు నిండిన యువతీ, యువకులు తమ ఓటుహక్కును నమోదు చేసుకోవాలని తహసీల్దార్ రవీందర్ రావు తెలిపారు. బుధవారం తహసీల్దార్ కార్యాలయంలో ఈవిఎంల అవగాహన ప్రచార రథం ప్రారంభించి . మాట్లాడారు. ఈవిఎంలో ఓటును ఎలా వేయాలి.. ఓటు యొక్క ప్రాముఖ్యతను గురించి వివరించారు. కార్యక్రమంలో ఉప తహసీల్దార్ ప్రవీణ్ కుమార్, సిబ్బంది ఉన్నారు.

## లయన్స్ సేవలను సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-ముప్కాల్

మండలంలోని ప్రజలు లయన్స్ క్లబ్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని క్లబ్ అధ్యక్షులు ముస్కు రాజేశ్వర్ బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ నెల చివరి వారం లేదా సెప్టెంబర్ మొదటి వారంలో ఉచిత కంటి వైద్య పరీక్షలు చేపట్టనున్నట్లు తెలిపారు. మండల కేంద్రంతోపాటు మండలంలోని ఒక గ్రామాన్ని ఎంపిక చేసి ప్రజలకు వైద్య సేవలు అందించేందుకు ప్రణాళిక రూపొందించడం జరుగుతుందని ముప్కాల్ లయన్స్ క్లబ్ సెక్రటరీ కట్ట మహేష్ యాదవ్, ట్రెజరర్ జక్కుల రాము, సభ్యులు చిల్క దినేష్, టీవీ. శంకర్, శ్రీధర్, గడ్డం సురేష్ పేర్కొన్నారు.

## భయంతోనే రెండు నియోజకవర్గాల్లో కేసీఆర్ పోటీ

- టీడీపీ అర్బన్ ఇంఛార్జి వినోద్



మాట్లాడుతున్న వినోద్‌కుమార్

నవతెలంగాణ-నిజామాబాద్‌సిటీ

రాష్ట్రంలో 119 అసెంబ్లీ నియోజక వర్గాలలో ఏ పార్టీతో పొత్తు లేకుండా టీడీపీ ఒంటరిగా పోటీ చేస్తుందని అర్బన్ ఇంఛార్జి వినోద్ కుమార్ అన్నారు. కేసీఆర్ భయంతో రెండు నియోజక వర్గాల్లో పోటీ చేస్తామని చెప్పడం, ఓటమికి దగర ఉన్న సంగతి తెలిసిందని అన్నారు. బుధవారం నగరంలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. మొన్న ప్రకటించిన ఎమ్మెల్యే లిస్టులో, గతంలో 30 మంది సిట్టింగ్‌లకు టికెట్ ఇవ్వనని చెప్పి, మళ్లీ వారికి ఇవ్వకపోతే పార్టీ మారుతారని, భయంతో సిట్టింగ్‌లకు టికెట్లు ఇచ్చారన్నారు. అగ్రవర్ణ కులాలకు 50శాతంపైగా టిక్కెట్లు ఇవ్వడం సిగ్గుచేటు, మహిళలకు 33శాతం యాడికి పోయిందని మండిపడ్డారు. కార్యక్రమంలో మైనారిటీ సెల్ అధ్యక్షులు ఫిరోజ్, అర్బన్ సీనియర్ నాయకులు శంకర్ ముదిరాజ్, నాగేశ్వరరావు పాల్గొన్నారు.

## విద్యార్థులకు కంటి పరీక్షలు



కంటి పరీక్ష చేస్తున్న వైద్యులు

నవతెలంగాణ-ఆర్మూర్

పట్టణంలోని మామిడిపల్లి నలంద పాఠశాలలో బుధవారం ఆర్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత కంటి పరీక్ష శిబిరం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో కంటి పరీక్షలు చేసి అవసరం ఉన్న విద్యార్థులకు కళ్ళజోళ్ళు అందించారు. కార్యక్రమంలో ఆర్ఆర్ ఫౌండేషన్ డైరెక్టర్ సుచరిత రెడ్డి, నలంద యాజమాన్యం ప్రసాద్, సాగర్, ఉపాధ్యాయ బృందం, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## తహసిల్దార్‌కు సన్మానం



తహసీల్దార్‌ను సన్మానిస్తున్న ప్రజాప్రతినిధులు

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

తహసిల్దార్‌గా ఇటీవల బాధ్యతలు చేపట్టిన రమేష్‌ను బుధవారం పలువురు ప్రజా ప్రతినిధులు మర్యాద పూర్వకంగా కలిశారు. ఆదిలాబాద్ జిల్లా నుండి పదోన్నతిపై కమ్మర్‌పల్లి నూతన తహసిల్దార్‌గా బాధ్యతలు చేపట్టినందుకు అభినందిస్తూ, శాలువాతో సత్కరించారు. ప్రజా సమస్యల పరిష్కారంలో తన వంతు కృషి చేస్తానని, ఇందుకు ప్రజా ప్రతినిధుల సహకారం కూడా ఎంతో అవసరమని తహసిల్దార్ రమేష్ పేర్కొన్నారు. కార్యక్రమంలో నర్సాపూర్ సర్పంచ్ పెండే ప్రభాకర్, డిప్యూటీ తాసిల్దార్ భాస్కర్, ఆర్ ఐ శరత్, టిఆర్ఎస్ పార్టీ ఎస్సీ సెల్ మండల నాయకులు పాలెపు రవి కిరణ్, ఆఫీస్, తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ అబ్దుల్ ఖవికి సన్మానం

నవతెలంగాణ-డిచ్‌పల్లి

ఇటీవల తెలంగాణ రాష్ట్ర ఉర్దూ అకాడమి ఉత్తమ అధ్యాపక అవార్డు అందుకున్న తెలంగాణ యూనివర్సిటీ లోని ఉర్దూ విభాగానికి చెందిన అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ మహమ్మద్ అబ్దుల్ ఖవికి తెలంగాణ యూనివర్సిటీ ఉర్దూ విభాగానికి చెందిన చైర్మన్ బోర్డ్ ఆఫ్ స్టడీస్ ఆధ్వర్యంలో బుధవారం కంప్యూటర్ సైన్స్ బిల్డింగ్ లో ఘనంగా సన్మానించారు. మాజీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ డాక్టర్ నసీం, ఉర్దూ డిపార్ట్మెంట్ కు సంబంధించిన అధ్యాపకులు డాక్టర్ మూసా ఖురేషి, హిందీ డిపార్ట్మెంట్ చెందిన డాక్టర్ ఎండి జమీల్ అహ్మద్, డాక్టర్. జేవేరియా, డాక్టర్ అతిక్ సుల్తాన్ గోరి, డాక్టర్ నందిని, డాక్టర్ నీలిమ తదితరులు అభినందనలు తెలిపారు.

## వికలాంగులకు పెన్షన్ రూ.4016 అందజేత



పింఛన్ తీసుకుంటున్న లబ్దిదారులు

నవతెలంగాణ - మాక్లూర్

రాష్ట్ర ముఖ్యమంత్రి కే. చంద్రశేఖర్ రావు ఇచ్చిన మాట ప్రకారం వికలాంగులకు రూ. 4016 ఈ నెల నుంచి అందిస్తున్నారని బి అర్ఎస్ కార్యకర్తలు తెలిపారు. బుధవారం మండలంలోని గొట్టుముక్కల గ్రామంలో లబ్ధిదారులకు పెంచిన పింఛన్ అందజేశారు. సిఎం కేసీఆర్ కు, ఎమ్మెల్యే జీవన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ దారం ప్రవీణ్, జీవన్ అన్న యూత్ అధ్యక్షులు గోపు రంజిత్, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నిధుల మంజూరు పత్రం అందజేత



నిధుల మంజూరుపత్రం అందజేస్తున్న మల్లికార్జున్‌రెడ్డి

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

మండలం లోని బషీరా బాద్ గ్రామంలోని మున్నూరు కాపు కుల సంఘ సభ్యులకు భవనం నిర్మాణానికి సంబంధించిన నిధుల మంజూరు పత్రాన్ని బుధవారం అందజేశారు. బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏలేటి మల్లికార్జున్ రెడ్డి చొరవతో నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు ధర్మపురి అర్వింద్ ఎంపీలాడ్స్ నిధుల నుండి రూ.4లక్షల 95వేలు మంజూరు చేశారు. అభివృద్ధి పనులకు నిధుల మంజూరు పత్రాన్ని చౌట్ పల్లిలోని తన స్వగృహంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏలేటి మల్లికార్జున్ రెడ్డి మున్నూరు కాపు కుల సంఘ సభ్యులకు అందజేశారు. నిధులు మంజూరు చేసిన ఎంపీ ధర్మపురి అర్వింద్, కృషి చేసిన ఏలేటి మల్లికార్జున్ రెడ్డికి సంఘ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో సక్కారం నర్సారెడ్డి, ఆకుల మోహన్, అల్లకొండ లింగన్న, సక్కారం నర్సయ్య, అల్లకొండ సురేష్, మున్నూరుకాపు సంఘ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర వైద్య విధాన పరిషత్ చైర్మన్‌కు సన్మానం



మధుశేఖర్‌ను సన్మానిస్తున్న గౌడసంఘ సభ్యులు

నవతెలంగాణ-ఆర్మూర్

పట్టణానికి చెందిన ప్రముఖ వైద్యులు మధు శేఖర్ రాష్ట్ర వైద్య విధాన పరిషత్ చైర్మన్ గా నియమించబడిన సందర్భంగా బుధవారం పట్టణ గౌడ సంఘం ఆధ్వర్యంలో శాలువా పూలమాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. చైర్మన్ పదవి ఇచ్చిన ముఖ్యమంత్రి కేసీఆర్ కు, మ్మెల్యే ఆశన్నగారి జీవన్‌రెడ్డి, నియోజకవర్గ ఇన్చార్జ్ రాజేశ్వర్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో పట్టణ గౌడ సంఘం ప్రతినిధులు ప్రశాంత్ గౌడ్, రమేష్ గౌడ్, ప్రసాద్ గౌడ్, పృథ్వీరాజ్ గౌడ్, అశోక్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## వేల్పూర్ తహసీల్దార్‌గా నాగార్జున



బాధ్యతలు స్వీకరిస్తున్న తహసీల్దార్ నాగార్జున

నవతెలంగాణ-వేల్పూర్

వేల్పూర్ మండలం తహసీల్దార్ ఎస్ నాగార్జున బుధవారం బాధ్యతలు స్వీకరించారు. వేల్పూర్ తహశీల్దార్‌గా పని చేసిన రాజేందర్‌ని ప్రభుత్వం కరీంనగర్ అదనపు కలెక్టర్‌గా బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నేపథ్యంలో అదిలాబాద్ జిల్లాలో తహసీల్దార్‌గా పని చేసిన రమేష్‌ను వేల్పూర్ తహశీల్దార్ గా బదిలీ చేశారు. బాధ్యతలు స్వీకరించిన రమేష్ మరుసటి రోజే వేరొక మండలానికి బదిలీ చెయ్యడం తో ఆయన స్థానంలో జగిత్యాల్ జిల్లాలో పని చేసిన నాగార్జున తహశీల్దార్‌గా బాధ్యతలు తీసుకున్నారు. బదిలీపై వచ్చిన తహశీల్దార్ కు ఆఫీస్ సిబ్బంది సన్మానం చేసి స్వాగతం పలికారు.

## అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు

నవతెలంగాణ-భీంగల్

మండలంలోని పెద్దమ్మకాడి తాండ, గోన్‌గొప్పుల గ్రామాలలో అభివృద్ధి పనులకు ఎంపిపి ఆర్మూర్ మహేష్, జెడ్పిటీసి చౌట్‌పల్లి రవి, పార్టీ మండల అధ్యక్షుడు దొనకంటి నర్సయ్య, సర్పంచ్ రాగి అనసూయ బుధవారం శంకుస్థాపనలు చేశారు. కార్యక్రమంలో శర్మనాయక్, గుణ్‌వీర్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# అంగన్వాడి ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలి

- సీఐటీయూ వినతి



వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

నవతెలంగాణ-కంఠేశ్వర్

అంగన్వాడీ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని సిఐటియు నాయకులు డిమాండ్ చేశారు. బుధవారం అంగన్వాడి ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని జిల్లా అదనపు కలెక్టర్, ఐసిడిఎస్ పీడీకి వినతి పత్రం ఇచ్చి చర్చించారు. ఈ సందర్భంగా అంగన్వాడీ యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షులు ఏ. రమేష్ బాబు మాట్లాడుతూ.. అంగన్వాడీ ఉద్యోగులకు టీ.ఏ, డీ.ఏ,లు ఇవ్వడంలేదన్నారు .కరోనా సమయంలో అంగన్వాడీ ఉద్యోగుల నుండి కోతలు పెట్టిన వేతనాల్లో వెయ్యి రూపాయలు ఇంతవరకు ఇవ్వలేదని, పెరిగిన వేతనాల్లో ఒక నెల బకాయిలు పెండింగ్లో ఉన్నాయని అన్నారు. వాటిని వెంటనే చెల్లించాలని వారు కోరారు. అంగన్వాడీ కేంద్రాల్లో ఖాళీలను భర్తీ చేయాలని, బీఎల్ఓ డ్యూటీలకు ఆయాలు లేని కేంద్రాలకు, అనారోగ్యంతో ఉన్నవారికి వయసు పైబడిన వారికి బిఎల్ఓ విధుల నుంచి మినాయింపు ఇవ్వాలని తెలిపారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ.. సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో అంగన్వాడీ ఉద్యోగుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పి స్వర్ణ, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పి చంద్రకళ, జిల్లా నాయకులు ఎలిజిబెత్ రాణి, గోదావరి, విజయ, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# రెండు లక్షల రూణమఫీ చేసి చూపుతాం

- రూ.500లకే గ్యాస్ సిలిండర్, పెన్షన్ 4వేలు అందజేస్తాం
- గడప గడపకు కాంగ్రెస్‌లో నాగేష్ రెడ్డి



ప్రజలతో మాట్లాడుతున్న నగేష్‌రెడ్డి

నవతెలంగాణ-డిచ్‌పల్లి

రైతన్నలకు రెండు లక్షల రుణమఫి చేసి చూపుతామని, 24గంటలు వ్యవసాయానికి ఉచిత విద్యుత్, రూ.500 లకే గ్యాస్ సిలిండర్, వృద్ధులు వితంతువులు, బీడీ కార్మికులకు పెన్షన్ 4వేల పేన్షన్ అందజేస్తామని నిజామాబాద్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్, పిసిసి ప్రధాన కార్యదర్శి కాటిపల్లి నాగేష్ రెడ్డి అన్నారు. గడప గడపకు కాంగ్రెస్ పార్టీ కార్యక్రమం లో బాగంగా ఇందల్ వాయి మండలంలోని ఎల్లారెడ్డి పల్లి, తిర్మన్ పల్లి గ్రామాలలో బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మహిళలకు రాష్ట్ర వ్యాప్తంగా ఉచిత బస్సు సౌకర్యం, వరి, ఇతర పంటలకు గిట్టుబాటు ధర కల్పిస్తామని హామీ ఇచ్చారు. కేసీఆర్ పాలనలో చేసిన అభివృద్ధి శూన్యమని అన్నారు. త్వరలో కాంగ్రెస్ డిక్లరేషన్‌ను ప్రజల ముందు ప్రవేశపెట్టడం జరుగుతుందని చెప్పారు. తెలంగాణ రైతులు, ప్రజలు దగా పడ్డారని, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత వ్యవసాయానికి పూర్వ వైభవం తెస్తామని అన్నారు. బీఆర్ ఎస్ పార్టీ డబుల్ బెడ్ రూం ఇండ్లు ఇస్తానని చెప్పి ఆ ఊసే ఎత్తలేదన్నారు. ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి 5 లక్షలు పూర్తి సబ్సిడీతో సహాయం, రెండు లక్షల ఉద్యోగాలు అందజేస్తామని, ఆరోగ్య శ్రీ పథకంలో 5 లక్షల వరకు ఉచిత వైద్య చికిత్స, విద్యార్థులందరికీ పీజు రీయింబర్స్‌మెంట్ అందజేస్తామన్నారు. కార్యక్రమంలో డిసిసి డెలిగేట్ వెంకటరెడ్డి,ముళ్ళంగి ఎంపిటిసి నర్సయ్య, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పోలసాని శ్రీనివాస్, డిసిసి ప్రధాన కార్యదర్శి గంగారెడ్డి, డిసిసి డెలికేట్ సుధాకర్, ఎన్ఎస్ యుఐ రూరల్ అధ్యక్షులు ఆశిష్, మండల మహిళా అధ్యక్షురాలు జంగిలి లక్ష్మీ, సినియర్ నాయకులు ఖాజా హబిబోద్దిన్, రాజన్న వీరేందర్ ,కరుణకర్, బద్దం రెడ్డి, ఉపసర్పంచ్ బైరయ్య, చుక్కా బోట్ల గంగా మణి, మండల, గ్రామస్థాయి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయి చెల్లించకపోతే గుణపాఠం తప్పదు

పీడీఎస్‌యూ భారీ ర్యాలీ, మానవహారం



మానవహారంగా ఏర్పడ్డ విద్యార్థులు

నవతెలంగాణ-నిజామాబాద్‌సిటీ

రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్‌లో ఉన్న 5వేల కోట్లకుపైగా ఫీజు రీయింబర్స్‌మెంట్ స్కాలర్షిప్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని, లేకపోతే విద్యార్థి లోకం రాష్ట్ర ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్తుందని పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఆర్.గౌతమ్ కుమార్, జన్నారపు రాజేశ్వర్ హెచ్చరించారు. పెండింగ్‌లో ఉన్న మొండి బకాయిలు విడుదల చేయాలని నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని రాజీవ్ గాంధీ ఆడిటోరియం నుండీ ఎన్టీఆర్ చౌరస్తా వరకు విద్యార్థులతో ర్యాలీ అనంతరం మానవహారం నిర్వహించారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ రాష్ట్రంలో దాదాపు 16 లక్షల మంది విద్యార్థులకు 2019 నుండి 5000 కోట్లకు పైగా ఉన్న స్కాలర్షిప్, ఫీజు రీయింబర్స్‌మెంట్ పెండింగ్‌లో ఉన్నాయని అన్నారు. రియంబర్స్మెంట్ విడుదల చేయకపోవడం లక్షలాది మంది ఉన్నత చదువులకు దూరం అవుతున్నారని వాపోయారు. టిఆర్ఎస్ ప్రభుత్వం గుళ్లకు గోపురాలకు సంక్షేమ పథకాలకు వేల కోట్లు కేటాయిస్తున్నారు కానీ విద్యార్థులకు ఫీజురియంబర్స్ మెంట్ చెల్లించటం లేదని, ప్రైవేట్ కళాశాల యాజమాన్యాలు కూడా విద్యార్థులకు సర్టిఫికెట్స్ ఇవ్వడం లేదని అన్నారు. కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి ప్రిన్స్, జిల్లా నాయకులు పవన్ దేవిక, మనోజ్, నిఖిల్, సునీల్, వంశీ, నాయకులు అక్షయ్, శివసాయి, రవీందర్, ఆకాష్, విజయ్, లహరి, రంజిత్, విద్యార్థులు పాల్గొన్నారు.

# చంద్రయాన్-3పై అవగాహన



ఆర్మూర్: స్మైల్ పాఠశాలలో..




నవీపేట్: చంద్రయాన్-3గా కూర్చున్న విద్యార్థులు

నవతెలంగాణ-విలేకరులు

**భీంగల్:** ఇస్రో చేపట్టిన చంద్రాయన్-3 విజయవంతం కావాలని శ్రీ సరస్వతి విద్యామందిర్ పాఠశాలలో విద్యార్థులు బుధవారం చంద్రాయన్-3 ఆకారంలో కూర్చున్నారు. ప్రపంచ దేశాలన్ని చంద్రాయన్‌పై ఉన్నాయని. ఇలాంటి తరుణంలో ఇది విజయవంతం కావడం వల్ల ప్రపంచంలో భరతదేశం పేరు ప్రఖ్యాతలు చిరకాలంగా నిలుస్థాయని పాఠశాల ప్రదానోపాద్యాయుడు రవికుమార్ తెలిపారు. కార్యక్రమంలో ఏవో నర్సరెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

**ఆర్మూర్:** పట్టణంలోని జెంటిల్ కిడ్స్ ప్లే స్కూల్‌లో చంద్రయాన్ - 3 లాండింగ్ సందర్భాన్ని ఘనంగా జరుపుకున్నారు. జెంటిల్ కిడ్స్ ప్లే స్కూల్ డైరెక్టర్ అండ్ కరస్పాండెంట్ లయన్ ప్రకాష్ గుజరాతి పిల్లలకు చంద్రయాన్ 3 సాటిలైట్ గురించి వివరించారు. ఇస్రో శాస్త్రవేత్తలకు ఈ సాటిలైట్ లాంచింగ్ సహకరించిన వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ లత, అధ్యాపక బృందం పాల్గొన్నారు.

**నవీపేట్:** భారతదేశంతోపాటు ప్రపంచం ఆత్రుతగా ఎదురుచూస్తున్న చంద్రయాన్ 3 విజయవంతం కావాలని లిటిల్ ఫ్లవర్ విద్యార్థులు బుధవారం ఆకాంక్షించారు. పాఠశాల విద్యార్థులు ఇస్రో, చంద్రయాన్- 3 ఆకారంలో కూర్చుని శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో కరస్పాండెంట్ హన్మాన్లు, ఉపాధ్యాయులు సాయరెడ్డి, గంగారెడ్డి, రాజు, లత, సుధారాణి, లక్ష్మీ పాల్గొన్నారు.

**ఆర్మూర్ :** పట్టణంలోని స్మైల్ పాఠశాలలో చంద్రయాన్-3 లాండింగ్‌పై అవగాహన కల్పించారు. విద్యార్థులకు చంద్రయాన్ గురించి వివరించినారు ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ కరస్పాండెంట్ షబానా గౌహర, డైరెక్టర్ రఫీ గౌహర్ మాట్లాడుతూ... పిల్లలకు ఖగోళ శాస్త్రంపై అవగాహన కల్పించడంతో ఇలాంటి ప్రయోగాలు వారిలో ఆసక్తి పెంచుతాయని అన్నారు. పరిశోధనల వైపు నడిపించేలా పాఠశాల స్థాయిలోనే పునాది పడాలని అన్నారు.

## సాదాసీదాగా సర్వసభ్య సమావేశం

నవతెలంగాణ-సిరికొండ

మండల కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయంలో బుధవా రం నిర్వహించిన మండల స్థాయి సాధారణ సర్వసభ్య సమావేశం సాదాసీదాగా ముగిసి ంది. ఎంపిపి సంగీతారాజేం దర్ అనారోగ్యంతో సమావేశానికి హాజరు అవగా పలు అంశాల పైన చర్చించి సమావేశం ముగించారు. కార్యక్రమంలో వైస్ ఎంపిపి తోట రాజన్న, తహసీల్దార్ రవీందర్ రావు, ఎంపిడిఓ లక్ష్మీ ప్రసాద్ ,ఎంపిటిసిలు, సర్పంచ్ లు,అధికారులు పాల్గొన్నారు.



పాల్గొన్న ప్రజాప్రతినిధులు, అధికారులు

# కాలనీల్లో అభివృద్ధి పనులు ప్రారంభం



పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే

నవతెలంగాణ-కంఠేశ్వర్

నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే గణేష్ బిగాల నిజామాబాద్ నగరంలో 5 కోట్ల 97 లక్షల రూ.లతో పలు అభివృద్ధి పనులని బుధవారం ప్రారంభించారు. అభివృద్ధి పనులకు భూమి పూజ చేయడానికి వచ్చిన ఎమ్మెల్యే గణేష్ బిగాలకి మహిళలు మంగళ హారతులతో ఘన స్వాగతం పలికారు. ఇంద్రాపూర్ నుండి భారతి రాణి కాలనీ వరకు బి ఆర్ ఎస్ యువజన విభాగం నాయకులు బైక్ ర్యాలీ నిర్వహించారు. 41వ డివిజన్‌లోఇందిర ప్రియ దర్శిని కాలనీలో 16 లక్షలతో నిర్మించిన పార్క్‌ను ప్రారంభించారు. 8వ డివిజన్ సీతారాం కాలనీలో కోటి రూపాయలతో, ఇందిర పూర్ కాలనీ లో కోటి రూపాయలతో 10వ డివిజన్ గోశాల రోడ్డులో కోటి రూపాయలతో, .13వ డివిజన్‌లో కోటి రూపాయలతో నిర్మిస్తున్న సిసి.రోడ్డు, సిసి డ్రైన్స్, కల్వర్టుల నిర్మాణానికి భూమి పూజ చేశారు. 11వ డివిజన్ భారతి రాణి కాలనీలో 2 కోట్లతో సి.సి.రోడ్డు, సి.సి డ్రైన్స్ కల్వర్టుల నిర్మాణానికి భూమి పూజ చేసి పనులు ప్రారంభించారు. 13వ డివిజన్ లో 81.40 లక్షలతో చేపడుతున్న శ్మశాన వాటిక అభివృద్ధి పనులను ప్రారంభించారు. కార్యక్రమంలో నగర మేయర్ దండు నీతు కిరణ్, అదనపు కలెక్టర్ చిత్ర మిశ్రా, మున్సిపల్ కమిషనర్ మంద మకరంద్, డిప్యూటీ మేయర్ ఇద్రిస్ ఖాన్, కార్పొరేటర్లు, నాయకులు పాల్గొన్నారు.

## సోయా పంటను పరిశీలించిన ఏడీఏ

**నవతెలంగాణ-పెద్దకొడప్‌గల్**

మండలంలోని లింగంపల్లి గ్రామంలో వ్యవసాయ అధికారి ఏడీఏ నూతన కుమార్ రైతు సోయపంటను బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైతు సోదరులు వ్యవసాయ శాఖ అధికారుల సలహాలు, సూచనలు పాటిస్తూ అధిక దిగుబడి రావాలంటే ముఖ్యంగా రసం పీల్చే పురుగులు, కాండం తొలిచే పురుగులు, వీటి నివారణకు వ్యవసాయ శాఖ అధికారుల సూచనలు పాటిస్తూ మందులను పిచికారీ చేయాలని కోరారు. సోయా పంటలో పల్లాకు తెగులు తెల్ల దోమ ఆశించడం వలన వస్తూ ఉన్నదని, దీని నివారణకు మొదటగా పసుపు రంగు ఆకులు ఉన్న చెట్లను పీకి నాశనం చేయాలన్నారు. తర్వాత పసుపు రంగు జిగురు అట్టలు ఎకరానికి పది చొప్పున అక్కడక్కడ అమర్చుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ శంకర్, విట్టల్‌వాడీ తండా సర్పంచ్ దీప్ చంద్, ఏఈఓ సునంద, పంచాయతీ సెక్రెటరీ రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ గ్రామంలో నీటి సమస్య

- పద్మాజివాడిలో రెండురోజులుగా రాని నీరు



**నవతెలంగాణ-సదాశివనగర్**

మండలంలోని పద్మాజివాడి గ్రామంలో రెండు రోజుల నుంచి తాగునీరు రాకపోవడంతో గ్రామస్తులు ఆందోళన చెందుతున్నారు. మిషన్ భగీరథ నీరు రెండు రోజుల నుంచి రాకపోవడంతో గ్రామస్తులు చేతిపంపుల వద్ద నుంచి నీటిని తెచ్చుకుంటున్నారు. ఈ గ్రామం గతంలో మండలంలోనే ఉత్తమ గ్రామ పంచాయతీగా ఎంపికైంది. ఉత్తమ గ్రామంలోనే పరిస్థితి ఇలా ఉంటే మిగతా గ్రామాల్లో సమస్య ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు. నీటి సమస్య ఉన్నా.. సర్పంచ్ పట్టించుకోవడం లేదని గ్రామస్తులు అంటున్నారు.

# ఇవ్వాల్సింది ఐదు లక్షలు..
# ఇచ్చింది రెండు లక్షలే..

## 'డబుల్' బిల్లులకు మోక్షమెప్పుడో..?

- అప్పుచేసి ఇండ్లు నిర్మించుకున్నా.. మంజూరుకాని బిల్లులు
- ఏడాది గడిచినా ఎదురుచూపులే
- తాజాగా 'గృహలక్ష్మి'లో భారీగా దరఖాస్తులు

**సొంత స్థలం ఉండి డబుల్ బెడ్ రూం ఇండ్లు నిర్మించుకున్న నిరుపేదలకు రూ.5లక్షలు ఇస్తామని గత ఎన్నికల్లో బీఆర్ఎస్ సర్కార్ ఇచ్చినా హామీ నీటిమూటగానే మిగిలింది. సర్కార్ హామీతో చాలా మంది ఇండ్లు నిర్మించుకున్నా.. వాటికి బిల్లులు పూర్తిస్థాయిలో రాలేదు. ఇదిలా ఉంటే.. తాజాగా ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో 'గృహలక్ష్మి' పథకాన్ని ప్రవేశపెట్టిన రాష్ట్ర ప్రభుత్వం.. సొంత స్థలం ఉన్నవారికి ఇల్లు నిర్మించుకునేందుకు రూ.3లక్షలు ఇస్తామని ప్రకటించింది. గతంలో నిర్మించుకున్న లబ్దిదారులకే బిల్లులు పూర్తిస్థాయిలో చెల్లించని ప్రభుత్వం.. గృహలక్ష్మిలో భాగంగా దరఖాస్తు చేసుకున్నవారికి ఆర్థికసాయం చెల్లిస్తుందా? లేదా? అనే ఆందోళన దరఖాస్తు దారుల్లో నెలకొంది.**



**నవతెలంగాణ-నిజాంసాగర్**

సొంత స్థలం ఉండి ఇల్లు కట్టుకోవడానికి రాష్ట్ర ప్రభుత్వం రూ.ఐదు లక్షలు ఆర్థిక సాయం చేస్తామని ప్రభుత్వం గతంలో ప్రకటించింది. అందులో భాగంగా మండల వ్యాప్తంగా ఇండ్లు నిర్మించుకునేందుకు గానూ 220 మంది నిరుపేదలను ప్రభుత్వం గుర్తించింది. ఇందులో 170 మంది లబ్ధిదారులు ఇండ్లు నిర్మించుకున్నారు. అయితే వారికి ప్రభుత్వం నుంచి రూ.5లక్షలు రావాల్సి ఉండగా.. ఒక్కో లబ్ధిదారుడికి కేవలం రూ.రెండు లక్షలు మాత్రమే వచ్చాయి. కొంతమంది లబ్ధిదారులకు మొత్తానికే డబ్బులు రాలేదు. ఒక్కొక్క లబ్ధిదారుడికి మూడు నుంచి ఐదు లక్షల రూపాయల వరకు బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయి. ఇల్లు నిర్మించుకుని ఏడాది గడిచినప్పటికీ ఇంకా బిల్లులు రాకపోవడంతో ఆ లబ్ధిదారులు ఆందోళన చెందుతున్నారు. ప్రభుత్వ నిధులపైన ఆశలు పెట్టుకున్న నిరుపేద ప్రజలు అప్పు చేసి మరీ ఇండ్లను నిర్మించుకున్నారు. అయినా బిల్లులు రాకపోవడంతో అప్పులలో కూరుకుపోతున్నారు. లబ్ధిదారులకు వెంటనే పెండింగ్ బిల్లులు వచ్చేలా అధికారులు, ప్రజాప్రతినిధులు కృషి చేయాలని లబ్ధిదారులు కోరుతున్నారు.

ఇదిలా ఉండగా ప్రస్తుతం గృహలక్ష్మి పథకంలో భాగంగా ప్రభుత్వం నిరుపేద ప్రజలకు స్థలం ఉన్నవారికి రూ.3లక్షలు ఆర్థికసాయం చేస్తామని ప్రకటించింది. అందులో భాగంగా ఇప్పటివరకు గృహలక్ష్మి పథకం కింద 910 మంది లబ్ధిదారులు దరఖాస్తు చేసుకున్నారు. అయితే గతంలో దరఖాస్తు చేసుకుని ఇండ్లు నిర్మించుకున్న వారికే బిల్లులు రాలేదు. ప్రస్తుతం కొత్తగా దరఖాస్తు చేసుకున్న వారికి బిల్లులు వస్తాయో రావోననే సందేహంలో పేద ప్రజలు ఉన్నారు.

## నర్సుగొండ గోరంచే వర్ధంతి

- 25 మంది యువకుల రక్తదానం



రక్తదానం చేసిన యువకులకు సన్మానం

**నవతెలంగాణ-మద్నూర్**

డోంగ్లి మండలంలోని పెద్దటాక్లి గ్రామంలో నర్సుగొండ గోరంచే వర్ధంతిని పురస్కరించుకొని రక్తదాన శిబిరాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ గ్రామ సర్పంచ్ రాజాబాయి విలాస్ మాట్లాడుతూ.. తమ ఊరు చిన్నదైనా రక్తదానంలో గొప్పదని పేర్కొన్నారు. రక్తదానం కోసం 25 మంది ముందుకు వచ్చి రక్తదానాన్ని అందించడం గొప్ప విషయమన్నారు. రక్తదానం చేసిన యువకులకు ప్రత్యేకంగా సన్మానించారు. కార్యక్రమంలో నర్సుగొండ కుమారులు రమేష్ గొండ, సాయిలు గొండ, బీఆర్ఎస్వీ జిల్లా అధ్యక్షులు విలాస్ గైక్వాడ్, స్కూల్ చైర్మన్ మూజుఫ్ పటేల్, కృష్ణ పటేల్, షాదుల్ సాబ్, యాదవ్ రావ్ పటేల్, సాదిక్ సాబ్, జీలాని సాబ్, సుధాకర్ పటేల్, మాధవ్ పటేల్, వజీరసాబ్, గ్రామస్తులు పాల్గొన్నారు.

## బోధన్‌కు రైళ్లు పునరుద్ధరించాలి

- జేఏసీ నాయకులు శివకుమార్

**నవతెలంగాణ-బోధన్ టౌన్**

బోధన్‌కు రైళ్ల పునరుద్ధరించాలని జేఏసీ నాయకులు శివకుమార్ డిమాండ్ చేశారు. బుధవారం బోధన్ పట్టణంలో రాకాసిపేట్ రైల్వేస్టేషన్ పరిశీలనకు వచ్చిన హైదరాబాద్ రైల్వే డివిజన్ మేనేజర్ లోకేష్ విష్ణోయ్‌కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా బోధన్ విద్యార్థి జేఏసీ నాయకులు శివకుమార్ మాట్లాడుతూ.. రాయలసీమ ఎక్స్‌ప్రెస్, బోధన్-కరీంనగర్ డెమో రైళ్లు బోధన్ నుంచి ప్రారంభించాలని అన్నారు. రైల్వే స్టేషన్‌లలో మరమ్మతులు, కనీస సౌకర్యాలు కల్పించాలని కోరారు. బోధన్-రాయలసీమ ఎక్స్‌ప్రెస్ రైళ్లు బోధన్ నుంచి ప్రారంభించాలని కోరారు. గత 13 నెలల నుండి రాయలసీమ వస్తున్న ప్రయాణికులను టికెట్ ఇవ్వకపోవడం దారుణమని అన్నారు. బోధన్, రాకాసిపేట్, గాంధీపార్కు స్టేషన్‌లలో నూతన రైల్వే స్టేషన్ నిర్మాణాలు చేపట్టాలని ప్లాట్ ఫారం ఎత్తు పెంచాలని రైల్వే స్టేషన్ల ఆధునీకరణ, సుందరీకరణ పనులు చేపట్టాలని. నిజామాబాద్-పెద్దపల్లి రైలు బోధన్ నుంచి ప్రారంభించాలని కోరారు. బోధన్ రైల్వే వ్యవస్థ మెరుగుపడితే పేద, మధ్యతరగతి ప్రజలకు సౌకర్యంగా ఉంటుందని అన్నారు. బోధన్-మీర్జాపల్లి ప్యాసెంజర్ 57502 రైలు పునరుద్దరించాలని అన్నారు. కార్యక్రమంలో బోధన్ విద్యార్థి జేఏసీ నాయకులు మోసిన్, నాగరాజు, సచిన్ పటేల్, సంజు తలరే, జునైద్, నవీన్, రాజేందర్, బడు, సుభాష్, సాయికుమార్ పాల్గొన్నారు.

## నిరుద్యోగ భృతి అమలు చేయాలి

**నవతెలంగాణ-బోధన్‌టౌన్**

రాష్ట్ర ప్రభుత్వం గత ఎన్నికల ప్రచారంలో ఇచ్చినటువంటి వాగ్దానం మేరకు నిరుద్యోగ భృతిని సత్వరమే అమలు చేయాలని, ఉద్యోగాల రిక్రూట్‌మెంట్ చేపట్టాలని డిమాండ్ చేస్తూ బుధవారం బీజేవైఎం ఆధ్వర్యంలో బోధన్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో రాస్తారోకో చేపట్టారు. ఈ సందర్భంగా బీజేవైఎం మండల అధ్యక్షులు భానుగౌడ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సీసీ డ్రైనేజీ నిర్మాణ పనులు ప్రారంభం

**నవతెలంగాణ-బోధన్‌టౌన్**

పట్టణంలోని రాకాసిపేట్ 11 వార్డులో పది లక్షల వ్యయంతో పీడీఎఫ్ నిధులతో బుధవారం సీసీ డ్రైనేజీ పనులను కౌన్సిలర్ తోకల లక్ష్మీ గంగారెడ్డి బుధవారం ప్రారంభించారు.

## విద్యార్థులకు బ్యాగ్స్ పంపిణీ

**నవతెలంగాణ-గాంధారి**

పెట్‌సంగెం బామన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మండలంలోని కాయితితండా గ్రామ పంచాయతీలోని అంగన్వాడీ కేంద్రం పిల్లలకు, 1వ తరగతి నుంచి 5వ తరగతి విద్యార్థులకు స్లేట్స్, స్కూల్ విద్యార్థులకు బ్యాగ్స్ బుధవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ అధ్యక్షుడు బామన్ అమర్ సింగ్ మాట్లాడుతూ.. ఒక జీవి జీవించడానికి గాలి ఎంత ముఖ్యమో ప్రతి వ్యక్తికి తెలిసే ఉంటుందని, ప్రతి పౌరుడు పర్యావరణాన్ని కాపాడుకోవలసిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ఆయన అన్నారు. కార్యక్రమంలో జాయింట్ సెక్రటరీ, బామన్ జీవన్, సభ్యులు బామన్ చత్రు, బామన్ సురేష్, బామన్ గణేష్, మంజ జీవన్, మంజ జైపాల్ తదితరులు పాల్గొన్నారు.

## కేసీఆర్ బహిరంగ సభకు తరలిన బీఆర్ఎస్ నాయకులు

**నవతెలంగాణ-లింగంపేట్**

మెదక్ జిల్లా కేంద్రంలో బుధవారం సాయంత్రం నిర్వహించిన కేసీఆర్ బహిరంగ సభకు లింగంపేట్ మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన వందలాది మంది బీఆర్ఎస్ నాయకులు పెద్ద ఎత్తున బయలుదేరారు. మెదక్ జిల్లా కేంద్రం కేసీఆర్ భారీ బహిరంగ సభ బుధవారం ఏర్పాటు చేశారు. సభకు లింగంపేట్ మండలంలో మోతే, నల్లమడుగు, పొల్కంపేట్, మంబోజిపేట, జల్దిపల్లి, కోర్పోల్, బానాపూర్, భవానీపేట్, శెట్పల్లి, సజ్జనపల్లి తదితర గ్రామాల నుంచి మండల కేంద్రానికి వచ్చి అక్కడి నుంచి తరలివెళ్లారు. తరలినవారిలో ఎల్లారెడ్డి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఒంటరి సిద్ధారెడ్డి, మండలాధ్యక్షులు దివిటి రమేష్, లింగంపేట్ ఎంపీపీ గరీబున్నిసా నయీం, లింగంపేట్ సింగిల్ విండో చైర్మన్ దేవేందర్‌రెడ్డి, నల్లమడుగు సింగిల్ విండో చైర్మన్ రమేష్, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు రాజయ్య, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నరహరి, మండల వైస్ ఎంపీపీ విట్టల్‌రెడ్డి, రైతు సమన్వయ సమితి మండలాధ్యక్షులు విష్ణువర్ధన్‌రెడ్డి, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ కేంద్రం సందర్శన

**నవతెలంగాణ-రెంజల్**

మండల కేంద్రంలోని అంగన్వాడీ కేంద్రాన్ని ఐసిడిఎస్ సూపర్వైజర్ ప్రమీల రాణి బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. అంగన్వాడీ చిన్నారులకు, గర్భిణులకు, బాలింతలకు ప్రతిరోజు క్రమం తప్పకుండా పౌష్టికారాన్ని అందజేయాలని ఆమె అంగన్వాడీ టీచర్‌ను ఆదేశించారు. బరువు ఎత్తులను కొలిచి వారికి పౌష్టికాహారాన్ని అందించాలన్నారు. ఆకుకూరలు కాయగూరలు ఎక్కువగా తీసుకోవాలన్నారు. తమ ఇంటి ముందర పెరట్లో స్వయంగా సేంద్రియ ఎరువులతో కూరగాయలు పండించుకోవాలని ఆమె అవగాహన కల్పించారు. కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ రాజ్యలక్ష్మి, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచ్ ఇంటి ముందు నర్సాపూర్ గ్రామస్తులు బైఠాయింపు



సర్పంచ్ ఇంటి ఎదుట బైఠాయింపు

**నవతెలంగాణ-గాంధారి**

మండలంలోని మొండిసడక్ సర్వపూర్ సర్పంచ్ స్వర్ణలత కృష్ణ గౌడ్ ఇంటిముందు నర్సాపూర్ గ్రామస్తులు సుమారు రెండు గంటల పాటు బైఠాయించారు. సర్వాపూర్ గ్రామంలో గ్రామ పంచాయతీని నిర్మించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఎమ్మెల్యే నిధులు మంజూరు చేస్తున్నట్టు ప్రకటించినా గ్రామంలో ఎలాంటి అభివృద్ధి జరగడం లేదని అభివృద్ధి చేయడం కోసం సర్పంచ్ శ్రద్ధ తీసుకోవడం లేదని ఆరోపించారు.

## కాంగ్రెస్ బీసీ సెల్ మండలాధ్యక్షుడిగా గోసుల గంగాకిషన్

**నవతెలంగాణ-రెంజల్**

ఓబీసీ జిల్లా అధ్యక్షులు రాజరాజ నరేందర్‌గౌడ్ ఆదేశాల మేరకు రెంజల్ బీసీ సెల్ మండలాధ్యక్షుడిగా గోసుల గంగాకిషన్ ఎంపిక చేసినట్లు ఆయన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జిల్లాలో అన్ని మండలాలకు బీసీ సెల్ అధ్యక్షులను నియమించినట్టు తెలిపారు.

## పతకాలు సాధించిన వారికి సన్మానం



క్రీడాకారులను, కోచ్‌ను సన్మానిస్తున్న పలువురు

**నవతెలంగాణ-దోమకొండ**

మండల కేంద్రంలోని చాముండేశ్వరి ఆలయంలో మార్గం సిండికేట్ ఆధ్వర్యంలో దోమకొండ గ్రామానికి చెందిన ఇద్దరు ఆర్చరీ క్రీడాకారులు రాష్ట్రస్థాయిలో పతకాలు సాధించిన కదిరే సింధుజ, మంతెన అనుదీప్‌ను ఆర్చరీ కోచ్ ప్రభుదాసును బుధవారం శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఆర్చరీ క్రీడలలో రాష్ట్రస్థాయిలో పతకాలు సాధించడం, దోమకొండ గ్రామానికి గుర్తింపు తేవడం అభినందనీయమని, భవిష్యత్తులో మరిన్ని ఉత్తమ పతకాలు సాధించాలని కోరారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ గజవాడ శ్రీకాంత్, సింగిల్ విండో చైర్మన్ నాగరాజురెడ్డి, ఎంపీటీసీ కడారి రమేష్, వార్డ్ సభ్యులు బొమ్మరి శీను, బురి రవికుమార్, మార్గం సిండికేట్ సభ్యులు పున్న రాములు పాల్గొన్నారు.

## ప్రధానోపాధ్యాయుల సమీక్ష సమావేశం

**నవతెలంగాణ-ఎల్లారెడ్డి**

మండలంలోని అన్ని యాజమాన్యాల ఉన్నత పాఠశాల, ప్రాథమిక ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు వ్యాయామ ఉపాధ్యాయులు మండలంలో నిర్వహించబోయే స్కూల్ గేమ్ ఫెడరేషన్‌పై మండల విద్యాధికారి వెంకటేశం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా క్రీడోత్సవాలు సెప్టెంబర్ రెండవ వారంలో నిర్వహించాలని నిర్ణయించినట్లు తెలిపారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు

**నవతెలంగాణ-ఎల్లారెడ్డి**

పట్టణ కేంద్రంలో పశువులకు గాలికుంటు నివారణ టీకాలను బుధవారం వేశారు. ఈ సందర్భంగా పట్టణంలోని 104 ఆవులకు, 348 గేదెలకు వ్యాధి నిరోధక టీకాలు ఇచ్చారు. కార్యక్రమంలో అసిస్టెంట్ డైరెక్టర్ డా.సుభాష్‌గా, పశువైద్య సిబ్బంది జూనియర్ వెటర్నరీ ఆఫీసర్ ఆంజనేయులు, మహిబుబ్, సాయిరెడ్డి, శ్రీనివాసరెడ్డి, రమేష్ రైతులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి

- స్పీకర్‌కు హైర్ బస్ డ్రైవర్ల వినతి



పిట్లం : వినతినిస్తున్న హైర్ బస్ డ్రైవర్లు

**నవతెలంగాణ-పిట్లం/వర్ని**

ఆర్టీసీ డిపోలో పనిచేస్తున్న హైర్ బస్ డ్రైవర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డికి బాన్సువాడ డిపో హైర్ బస్ యూనియన్ ఆధ్వర్యంలో నివాస గృహంలో వినతి పత్రం అందజేసినట్టు యూనియన్ పీఆర్‌ఓ రాములు తెలిపారు. బుధవారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బాన్సువాడ ఆర్టీసీ డిపోలో గత 15 సంవత్సరాలుగా హైర్ బస్ డ్రైవర్లుగా చాలీచాలని వేతనంతో విధులు నిర్వహిస్తున్నామని అన్నారు. ప్రభుత్వం ఇటీవల ఆర్టీసీ ఉద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పించినట్లు తమకు కూడా ఉద్యోగ భద్రత కల్పించి ఆదుకోవాలని కోరారు. దీంతో సభాపతి స్పందించి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి న్యాయం చేస్తానని సానుకూలంగా స్పందించారని ఆయన అన్నారు.

**స్పీకర్ పోచారంకు అభిమానుల సన్మానం..**

**వర్ని :** శాసనసభ స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డికి మళ్లీ టికెట్ ప్రకటించడంతో ఉమ్మడి వర్ని, చందూర్, మోస్రా మండల అభిమానులు ఆయనకు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా పుష్పగుచ్ఛాలను అందజేసి, శాలువా కప్పి సన్మానించారు. బుధవారం బాన్సువాడలో స్పీకర్ నివాసంలో చందూర్ బీఆర్ఎస్ మండల సీనియర్ నాయకులు స్పీకర్‌ను మర్యాద పూర్వకంగా కలిసి అభినందించారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు అరికెల సాయరెడ్డి, మాజీ ఎంపీటీసీలు నర్సింలు, డీలర్ నర్సింలు, రైతు కోకన్వీనర్ కుమ్మరి బాబు, మాధవరెడ్డి, సంజీవ్‌రెడ్డి, ఎంపీటీసీ సాయిలు తదితరులు పాల్గొన్నారు.

## మెట్ట పద్ధతి సాగు రైతుకు లాభాలు

- జిల్లా వ్యవసాయ అధికారి భాగ్యలక్ష్మి



పంటను పరిశీలిస్తున్న జిల్లా వ్యవసాయాధికారిణి

**నవతెలంగాణ-లింగంపేట్**

గ్రామీణ ప్రాంతంలోని చిన్న సన్నగా రైతులు మెట్ట పద్ధతిలో వరి పంటలు సాగు చేస్తే రైతులకు కూలీల ఖర్చు తగ్గుతుందని జిల్లా వ్యవసాయ అధికారి భాగ్యలక్ష్మి అన్నారు. బుధవారం మండలంలోని నల్లమడుగు గ్రామంలో మెట్ట పద్ధతిలో సాగుచేసిన వరి పంటను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ పద్ధతిలో సాగు చేయడం వలన సమయం ఆదా అవడమే కాకుండా కూలీల ఖర్చును కూడా సులభంగా తగ్గించవచ్చునని ఆమె అన్నారు. నారుమడి ఏర్పాటు చేయవలసిన అవసరం ఉండదని, ఖర్చు కూడా నాలుగు నుంచి ఐదు వేల వరకు ఆదా అవుతుందని చెప్పారు. ఈ మెట్ట సాగులో కలుపును నివారిం చడం కోసం వివాయా అనే మందును ఎకరానికి ఒక లీటర్ చొప్పున పిచికారీ చేయాలని రైతులకు సూచించారు. రైతులు మెట్ట పద్ధతి సాగులను రైతులు ముందుకు వచ్చినట్లయితే వ్యవసాయ అధికారులు దానికి సంబంధించిన సాగు విధానాన్ని వివరించనున్నట్టు తెలిపారు. మెట్ట పద్ధతి సాగు చేస్తున్న రైతులను ఆమె అభినందించారు. పలు రైతులు వీరిని ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. సాగులో రైతులకు సమస్యలను అడిగి తెలుసు కున్నారు. కార్యక్రమంలో ఏఈఓ సంతోష్, రైతులు ఎట్టం శంకరయ్య, ఎట్టం లక్ష్మణ్, ఇమ్రాన్ తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్, బీజేపీ బాహాబాహీ

- ఎమ్మెల్యే ఇంటి ముట్టడికి బీజేపీ కార్యకర్తల యత్నం..
- అడ్డుకున్న బీఆర్ఎస్ నాయకులు



బాన్సువాడ : స్పీకర్ ఇంటి ఎదుట లబ్దిదారులు..



బిచ్కుంద : ఎమ్మెల్యే షిండేను అడ్డుకున్న బీజేపీ కార్యకర్తలు

**నవతెలంగాణ-బిచ్కుంద**

అర్హులైన పేదవారికి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మించలేదని, నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి అమలు చేయడం లేదంటూ రాష్ట్ర బిజెపి ఇచ్చిన పిలుపు మేరకు బిజెపి కార్యకర్తలు జుక్కల్ శాసనసభ్యులు హనుమంత్ షిండే ఇంటి ముట్టడికి యత్నించగా పోలీసులు అడ్డుకున్నారు. బిజెపి, బీఆర్ఎస్ కార్యకర్తలు వాగ్వివాదానికి దిగగా అక్కడ ఉద్రిక్త వాతావరణం చోటుచేసుకుంది. ఎమ్మెల్యే హనుమంత్ షిండేకు వ్యతిరేకంగా బిజెపి కార్యకర్తలు నినాదాలు చేయడంతో బీఆర్ఎస్ కార్యకర్తలు బాహాబాహీకి దిగారు. పోలీసులు జోక్యం చేసుకొని బిజెపి కార్యకర్తలను అక్కడ నుండి పంపివేయడంతో ఉద్రిక్తంగా మారిన ప్రాంతం సద్దుమణిగింది.

**ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ముట్టడికి యత్నం.. బీజేపీ నాయకుల అరెస్ట్**



ఎల్లారెడ్డి : అరెస్టయిన నాయకులు

**ఎల్లారెడ్డి :** ఎల్లారెడ్డి మండల కేంద్రంలో గల ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ ముట్టడికి బిజెపి ఓబీసీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బైండ్ల పోచన్న ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున బిజెపి నాయకులు ర్యాలీగా బయలుదేరి ముట్టడికి ప్రయత్నం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులకు ఉచిత ఎరువులు, నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి, దళితులకు మూడెకరాల భూమి, కొత్త రేషన్ కార్డుల పంపిణీ, అర్హులైన పేదలందరికీ డబుల్ బెడ్ రూమ్ ఇల్లు, అర్హులైన వారందరికీ దళిత బంధు ఇవ్వాలని డిమాండ్ చేశారు. మార్గమధ్యంలో పోలీసులు వారిని అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కి తరలించారు. బిజెపి రాష్ట్ర నాయకులు బత్తిని దేవేందర్ , జిల్లా ప్రధాన కార్యదర్శి బాపు రెడ్డి , జిల్లా కార్యదర్శి మహిపాల్ యాదవ్ ,లింగంపేట్ మండల అధ్యక్షులు దత్తురాం, తాడ్వాయి మండల అధ్యక్షులు వెంకట్రావు, ఎల్లారెడ్డి మండల అధ్యక్షులు ఎస్ ఎన్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు సతీష్ బీజేవైఎం మండల అధ్యక్షులు పికె నరేష్, పట్టణ అధ్యక్షులు శంకర్, ఉపాధ్యక్షులు ప్రశాంత్, శివ, సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

**బాన్సువాడ :** స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డి ఇంటి ఎదుట ఆందోళన చేపట్టేందుకు వచ్చిన బీజేపీ నాయకులను డబుల్ బెడ్‌రూం లబ్దిదారులు అడ్డుకున్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా 11000 డబుల్ బెడ్ రూం ఇండ్లు నిర్మించి ఇచ్చి స్పీకర్‌పై ఆరోపణలు చేయడం సరికాదని ఆగ్రహం వ్యక్తం చేశారు.

## అవార్డు గ్రహీతకు సన్మానం



**నవతెలంగాణ-భీంగల్**

స్వాతంత్ర దినోత్సవం రోజు మంత్రి వేముల ప్రశాంత్ , జిల్లా కలుక్టర్ రాజీవ్‌గాంధీ హన్మంతు, డీఆర్‌డివో చందర్‌నాయక్ చేతుల మీదుగా ఉత్తమ అవార్డు పొందిన ఐకెపి సిసి పురస్తు నరేషను ఏపియం కుంట శ్రీనివాస్, మండల సమైఖ్య ఆధ్వర్యంలో బుధవారం పట్టణకేంద్రంలోని ఐకెపి కార్యాలయంలో సన్మానించారు. నరేష మహిళా సంఘాల బలోపేతానికి చేసిన కృషి అభినందనీయమని కొనియాడారు. కార్యక్రమంలో సిసిలు సాయిలు, బాస్కర్, మహిళలు పాల్గొన్నారు.

## ఆపదలో అండగా ఎమ్మెల్సీ కవిత



**నవతెలంగాణ-నవీపేట్**

అనారోగ్యంతో బాధపడుతున్న నాలేశ్వర్ గ్రామానికి చెందిన గర్నపల్లి పెంటన్నకు ఎమ్మెల్సీ కవిత మెరుగైన వైద్యం కోసం లక్ష రూపాయల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును మంజూరు చేసినట్లు సొసైటీ చైర్మన్ మగ్గరి హన్మాన్లు బుధవారం తెలిపారు. నిరుపేదలైన పెంటన్న అనారోగ్యంతో బాధపడుతూ నిమ్స్ ఆసుపత్రిలో చేరగా రెండు లక్షలు ఖర్చు అవుతుండడంతో ఎమ్మెల్సీ కవిత దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే స్పందించి లక్ష రూపాయల ఎల్‌ఓసిని మంజూరు చేయగా కుటుంబ సభ్యులకు అందించారు. ఆపదలో అండగా నిలిచిన ఎమ్మెల్సీ కవితకు కృతజ్ఞతలు తెలిపారు.

# వికలాంగులు మానసికంగా సకలాంగులే

- **జుక్కల్ ఎమ్మెల్యే హనుమంత్ షిండే**

**నవతెలంగాణ-బిచ్కుంద**

గతంలో పాలించిన ప్రభుత్వాలు వికలాంగుల పట్ల చిన్నచూపు చూసేవని అప్పటి ప్రభుత్వాలు ప్రతినెల రూ.75 వికలాంగులకు చెల్లించే వారని, తెలంగాణ ఏర్పడిన తర్వాత వికలాంగుల అభ్యున్నతికి ప్రతినెల పెన్షన్ డబ్బులు పెంచుతూ ప్రస్తుతం రూ.4016కు పెంచామని, ఇప్పుడు వికలాంగులు మానసికంగా సకలాంగులేనని జుక్కల్ శాసనసభ్యులు, అసెంబ్లీ ప్యానల్ స్పీకర్ హనుమంత్ షిండే అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని మున్నూరు కాపు కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వికలాంగులకు పెంచిన ఆసరా పెన్షన్ పత్రాల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే హనుమంత్ షిండే పాల్గొని మాట్లాడుతూ.. గతంలో ప్రతి గ్రామంలో గ్రామానికి 30 వరకు పెన్షన్లు ఉండేవని ప్రస్తుతం 8రకాల పెన్షన్లు అమలు చేస్తూ ప్రతి గ్రామానికి 200 పైనే పెన్షన్లు ఇస్తున్నామని అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ జుక్కల్ నియోజకవర్గం నుంచి తనకు బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా ప్రకటించడం తాను మొట్టమొదటి వికలాంగుల కార్యక్రమంలో పాల్గొనడం తన అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు. జుక్కల్ నియోజకవర్గంలో 4,899 వికలాంగులకు పెన్షన్లు ఇస్తున్నామని, వృద్యాప, ఒంటరి మహిళలకు గీత కార్మికులకు తదితర పెన్షన్లను నియోజకవర్గంలో 35 వేల పెన్షన్ ఇస్తున్నామన్నారు. పెరిగిన వికలాంగుల పెన్షన్ డబ్బులు ఈ నెల నుంచి వారి ఖాతాలో జమ అవుతాయని అన్నారు. వర్షాకాలంలో చెడిపోయిన రోడ్ల మరమ్మతుల కోసం రెండు కోట్ల 35లక్షల నిధులు మంజూరయ్యాయని నియోజకవర్గంలో 22 కోట్లతో పది బీటీ రోడ్ల మంజూరయ్యాయని అన్నారు. ఈ ప్రాంతంలో పుట్టి పెరిగిన వాడిని కాబట్టి ఇక్కడ సమస్యలు అర్థం చేసుకొని ప్రజలకు ఇబ్బందులు రాకుండా ముందుగానే నిజాంసాగర్‌లో ప్రధాన రహదారి బ్రిడ్జి శిథిలావస్థకు చేరుకోవడంతో 25కోట్లతో నూతన బ్రిడ్జి నిర్మాణం చేపట్టినట్టు వివరించారు. గత పది సంవత్సరాల నుంచి బీటీ రోడ్లు డబుల్ రోడ్లు జాతీయ రహదారి అభివృద్ధి చేసుకొని అవసరమున్న చోట బ్రిడ్జిల నిర్మాణం చేపట్టి జుక్కల్ నియోజకవర్గానికి అభివృద్ధి చేశామన్నారు. వికలాంగులు సభ ప్రాంగణంలో నృత్యాలు చేస్తూ పాటలు పాడి తాము ఎవరికి తక్కువ కాదని ఉత్సాహంతో గెంతులు వేశారు. అనంతరం వికలాంగులకు పెరిగిన పెన్షన్ పత్రాలను ఎమ్మెల్యే చేతుల మీదుగా అందజేశారు. మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ దఫేధార్ రాజు, సీఈవో సాయ గౌడ్, ఎంపీపీలు అశోక్ పటేల్, నీలు పటేల్, ఏఎంసీ చైర్మన్ నాగ్‌నాథ్ పటేల్, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు వెంకట్రావు దేశాయ్, రైతు సహకార సంఘం అధ్యక్షులు శ్రీహరి బాలు, మాజీ ఏఎంసీ చైర్మన్ శ్రీహరి రాజు, మాధవరావు దేశాయ్, సర్పంచ్‌లు దరాస్ సురేష్, గంగారెడ్డి, శివనందప్ప, నాయకులు రామచందర్, హనుమాన్లు, యాదవరావు, బొమ్మల లక్ష్మణ్, డాక్టర్ రాజు, హాజీలక్ష్మణ్, జుక్కల్ నియోజకవర్గంలోని నాయకులు, కార్యకర్తలు, అధికారులు పాల్గొన్నారు.



పెంచిన పింఛన్ మంజూరు పత్రాలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే



సంతోషంతో నృత్యం చేస్తున్న వికలాంగుడు



పాటపాడుతున్న వికలాంగుడు పుల్కల్ సంజు

## ముదిరాజులకు అసెంబ్లీ సీట్లను ప్రకటించాలి

- **తెలంగాణ ముదిరాజ్ మహాసభ జిల్లా ఉపాధ్యక్షులు తాడం కృష్ణ**

**నవతెలంగాణ-ఎడపల్లి**

ముదిరాజులకు అసెంబ్లీ సీట్లను ప్రకటించాలని తెలంగాణ ముదిరాజ్ మహాసభ జిల్లా ఉపాధ్యక్షులు తాడం కృష్ణ డిమాండ్ చేశారు. మండలంలోని జానకంపేట్ గ్రామానికి చెందిన జనార్ధన్ ముదిరాజ్ తండ్రి మరణించడంతో బాధిత కుటుంబాన్ని తెలంగాణ ముదిరాజ్ మహాసభ నాయకులు బుధవారం పరామర్శించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తెలంగాణ ముదిరాజ్ మహాసభ జిల్లా ఉపాధ్యక్షులు తాడేం కృష్ణ ముదిరాజ్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో 115 అసెంబ్లీ సీట్లను ప్రకటించిన కేసీఆర్ ప్రభుత్వం సుమారు 50 లక్షలు ఉన్న ముదిరాజ్‌లకు ఒక్క స్థానం కూడా ప్రకటించకపోవడం ఆ జాతిని అవమానించినట్లేనని అన్నారు. అంతేకాకుండా కనీసం సంగారెడ్డి, పటాన్‌చెరువు నియోజకవర్గాల్లో నీలం మధు ముదిరాజ్, పులి మామిడిరాజు ముదిరాజ్‌లకు కూడా పార్టీ అసెంబ్లీ స్థానం కేటాయించకపోవడం సిగ్గుచేటన్నారు. ఇప్పటికైనా ప్రకటించిన అసెంబ్లీ స్థానాల్లో తప్పనిసరిగా ఐదు నుంచి పది అసెంబ్లీ సీట్లను ప్రకటించి బీసీలలో ప్రధాన జాతి అయిన ముదిరాజ్‌లకు న్యాయం చేయాలన్నారు. అదే విధంగా సుమారు నిజామాబాద్ జిల్లాలో రెండు లక్షల వరకు జనాభా ఉన్న ముదిరాజులకు రెండు అసెంబ్లీ స్థానాలను కల్పించాలని డిమాండ్ చేశారు. అంతేకాకుండా ప్రభుత్వం ప్రకటించిన జీవోలు 6, 98, 104 ప్రకారం నిజామాబాద్ జిల్లాలో ప్రతి ముదిరాజ్ కుటుంబాలకు చెరువులలో చేపల సభ్యత్వంతో పాటు, ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ, సబ్సిడీ పథకాలు ప్రతి ఒక్క కుటుంబానికి అందేలా జిల్లా అధికార యంత్రాంగం సహకారంతో, స్థానిక ఎమ్మెల్యేలు చొరవ చూపి వెంటనే ముదిరాజు జాతికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. లేదంటే వచ్చే ఎన్నికల్లో జాతి చైతన్యం ఓటు రూపంలో తప్పక తగిన ప్రతిఫలాన్ని చూడాల్సిన అవసరం ఎంతైనా ఉంటుందని ఆయన హెచ్చరించారు. కార్యక్రమంలో తెలంగాణ ముదిరాజ్ మహాసభ ఎడపల్లి మండల నాయకులు సున్నపు ఒడ్డెన్న, జిల్లా ప్రచార కార్యదర్శి నెల్లి రాజు, జనార్దన్, స్వామి, నీలం గంగాధర్ పాల్గొన్నారు.

## కాంగ్రెస్ మైనారిటీ రాష్ట్ర అధ్యక్షులు సోహేల్‌ను కలిసిన రఫీక్




సోహేల్‌కు పుష్పగుచ్ఛం అందజేస్తున్న రఫీక్

**నవతెలంగాణ-లింగంపేట్**

కాంగ్రెస్ పార్టీ మైనార్టీ రాష్ట్ర అధ్యక్షులు సోహేల్‌ను మైనార్టీ సెల్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రఫిక్ బుధవారం హైదరాబాద్‌లోని ఆయన కార్యాలయంలో కలిశారు. తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ మైనార్టీ ప్రధాన కార్యదర్శిగా గత రెండు రోజుల క్రితం లింగంపేట్ గ్రామానికి చెందిన రఫిక్‌ను నియమించారు. ఈ సందర్భంగా నియామకపత్రాన్ని టీపీసీసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు మదన్మోహన్ చేతుల మీదుగా నియామకపత్రాన్ని అందుకున్నారు. తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ అధ్యక్షులు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో కామారెడ్డి జిల్లా సోషల్ మీడియా ఇంచార్జి సజీద్, లింగంపేట్ గ్రామపంచాయతీ వార్డ్ కౌన్సిలర్ మంద దుర్గప్రసాద్, లింగంపేట్ టౌన్ కాంగ్రెస్ యూత్ ప్రెసిడెంట్ ఇర్ఫాన్ ఉన్నారు.

## జీపీ రికార్డులను పరిశీలించిన ఆడిట్ అధికారులు

**నవతెలంగాణ-రెంజల్**


మండలంలోని నీల గ్రామపంచాయతీ రికార్డులను ఆడిట్ అధికారులు బుధవారం పరిశీలించారు. సంవత్సరానికి సంబంధించిన రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు. ఆడిట్ అధికారి అమృత్ కుమార్ ఆధ్వర్యంలో పురుషోత్తం, రవికుమార్, సరితలు పంచాయతీకి సంబంధించిన ప్రతి ఒక్క రికార్డును వారు పరిశీలించారు. వారి వెంట గ్రామ కార్యదర్శి బి.రాణి, కారోబార్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## అసెంబ్లీ ఎన్నికల్లో గెలుపు ఖాయం

**నవతెలంగాణ-బోధన్**

త్వరలో జరిగే శాసనసభ ఎన్నికల్లో బోధన్ నియోజకవర్గ ఎమ్మెల్యేగా బీజేపీ అభ్యర్థి విజయం సాధించబోతున్నారని పండర్ పూర్ ఎమ్మెల్యే సమాధాన్ మహదేవ్ ఔతాడే అన్నారు. బుధవారం సాలూర మండలంలో నిర్వహించిన బీజేపీ మండల కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో అభివృద్ధి కుంటుపడిందని అన్నారు. బోధన్ నియోజకవర్గంలో గుంతలమయమైన రహదారులు ఉండడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. గ్రామ పంచాయతీలకు నిధులు లేక సర్పంచులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని పేర్కొన్నారు. అంతే కాకుండా ఆసుపత్రులలో వైద్య సౌకర్యాలు సక్రమంగా లేవని అన్నారు. సమావేశంలో నాయకులు మేడపాటి ప్రకాష్‌రెడ్డి, మోహన్‌రెడ్డి, న్యాయవాది నరసింహారెడ్డి, గోనే ప్రవీణ్, అశోక్‌రెడ్డి, శ్యామ్‌రాజ్ తదితరులు పాల్గొన్నారు.

## 4వ జిల్లాస్థాయి యోగాసన విజేతలకు అభినందనలు




విద్యార్థులను అభినందిస్తున్న ఉపాధ్యాయులు

**నవతెలంగాణ-రాజంపేట్**

యోగాసన జిల్లా స్థాయి పోటీల్లో శివాయిపల్లి పాఠశాల విద్యార్థులు మొదటి, రెండవ స్థానంలో నిలిచినందుకు ఎంతో సంతోషంగా ఉందని సర్పంచ్ విట్టల్‌రెడ్డి పేర్కొన్నారు. అనంతరం ఈ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు స్వామి మాట్లాడుతూ.. బాలురు సబ్ జూనియర్ విభాగంలో మొదటి, రెండవ స్థానంలో నిలిచిన పాఠశాల విద్యార్థులు రాష్ట్రసాయి వరకు వెళ్లాలని ఆయన తెలిపారు. కార్యక్రమంలో ఎస్ఎంసీ చైర్మన్ బాలరాజు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# సమగ్ర శిక్ష కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులర్ చేయాలి

- **ముఖ్యమంత్రికి పోస్ట్‌కార్డులు**

**నవతెలంగాణ-గాంధారి/పిట్లం**

గాంధారి మండలంలో విద్యా శాఖలో పనిచేస్తున్న విద్యాశాఖ సమగ్ర శిక్ష కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని కోరుతూ ముఖ్యమంత్రి కేసీఆర్‌కు ఆ ఉద్యోగులు పోస్ట్ కార్డులను బుధవారం పంపాపరు. కార్యక్రమంలో గాంధారి మండల జాక్ ప్రెసిడెంట్, జనరల్ సెక్రెటరీ గంగాప్రసాద్, జాక్ సభ్యులు రామారావు, పెంటయ్య, సాయన్న, మండల సభ్యులు పాల్గొన్నారు.



గాంధారి : సీఎంకు పోస్టుకార్డు

**పిట్లం :** మండల కేంద్రంలోని విద్యాశాఖలో పనిచేస్తున్న సర్వశిక్ష అభియాన్ కాంట్రాక్టు ఉద్యోగులు బుధవారం పోస్టుకార్డు ఉద్యమం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్వశిక్ష అభియాన్ ఉద్యోగులు మాట్లాడుతూ.. కాంట్రాక్టు ఉద్యోగులుగా పనిచేస్తున్న తమకు పర్మినెంట్ చేయాలని, బీమా పథకం అమలు పరచాలని డిమాండ్ చేస్తూ పోస్ట్ కార్డుపై తమ డిమాండ్లను రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్, ఐటీ శాఖ మంత్రి కేటీఆర్, ఆర్థిక వైద్య శాఖ మంత్రి హరీష్‌రావు, డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ వారికి రాసి పోస్ట్ చేశారు. కార్యక్రమంలో కాంట్రాక్టు ఉద్యోగులు అంబయ్య, అశోక్, గంగాధర్, పాష, విట్టవ్వ, రఫీక్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే షకీల్‌ను కలిసిన బీఆర్ఎస్ నాయకులు



ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు తెలుపుతున్న నాయకులు

**నవతెలంగాణ-ఎడపల్లి**

మండలంలోని జానకంపేట మాజీ ఉపసర్పంచ్ గంగాప్రసాద్, పోచారం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు తాడెం నవీన్‌లతోపాటు ఆ పార్టీ నాయకులు బుధవారం బోధన్ నియోజకవర్గ శాసనసభ్యులు మహమ్మద్ షకీల్ అమీర్‌ను ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. బోధన్ ఎమ్మెల్యే ఎండి షకీల్ అమీర్‌ను రానున్న ఎన్నికల్లో మూడోసారిగా పేరు ప్రకటించడం పట్ల నాయకులు హర్షం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యే మహమ్మద్ షకీల్ ఆమేర్‌ను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. రానున్న ఎన్నికల్లో ఎండి షకీల్ అమీర్ గెలుపునకు కృషి చేస్తామన్నారు.

## కలెక్టరేట్ ముందు మోకాళ్లపై నిరసన




మోకాళ్లపై నిలబడి నిరసన వ్యక్తం చేస్తున్న రెండో ఏఎన్ఎంలు

**నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ**

ఏఐటీయూసీ ఆధ్వర్యంలో రెండో ఏఎన్ఎం రాష్ట్రవ్యాప్త నిరసనలో భాగంగా బుధవారం నిజామాబాద్ నూతన కలెక్టరేట్ ముందు మోకాళ్ల ప్రదర్శన చేశారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు పి నర్సింగ్ రావు మాట్లాడుతూ ఏఎన్ఎంలను రెగ్యులర్ చేయాలని, నూతనంగా ప్రవేశపెట్టిన నోటిఫికేషన్ రద్దు చేయాలని ఈనెల 16 నుండి సమ్మె చేస్తున్నారు. కరోనా కష్టకాలంలో ప్రాణాలను పణంగా పెట్టి సేవ చేసినా ఏఎన్ఎం లను పట్టించుకోకపోవడం విడ్డూరం అని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సమస్యలను పరిష్కరించకపోగా సమ్మెను విచ్ఛిన్నం చేయడానికి కుట్రలు చేస్తుందన్నారు. ఏఎన్ఎం లను రెగ్యులర్ చేసి వారికి న్యాయం చేసే విధంగా చూడాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. లేకపోతే ఏఎన్ఎంల సమ్మె రాష్ట్రవ్యాప్తంగా ఉధృతంగా చేస్తామని అన్నారు. కార్యక్రమంలో యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు సంధ్యారాణి, భాగ్యమ్మ, ఏఐటీయూసీ జిల్లా నాయకులు పి హనుమాన్లు, సవిత, కళావతి, రాణి, తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే బాజిరెడ్డికి జన నీరాజనం

**కార్లు, బైక్‌ల ర్యాలీతో ఘన స్వాగతం**

**నవతెలంగాణ-డిచ్‌పల్లి**

రాబోయే అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న శాసనసభ ఎన్నికల్లో నిజామాబాద్ రూరల్ అసెంబ్లీ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా ఆర్టీసీ చైర్మన్, ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ మరోసారి ఎంపికైన నేపథ్యంలో బుధవారం మొట్టమొదటిసారిగా నిజామాబాద్ రూరల్ నియోజకవర్గానికి వస్తున్న సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, అభిమానులు భారీ వాహన ర్యాలీతో కనివినీ ఎరుగని రీతిలో ఘన స్వాగతం పలికారు.

నిజామాబాద్ జిల్లా సరిహద్దు ఇందల్‌వాయి మండలంలోని చంద్రాయన్‌పల్లి వద్ద ఆర్టీసీ చైర్మన్, ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్‌కు ఘన స్వాగతం ఏర్పాటు చేశారు. చంద్రాయన్ పల్లి వద్ద అమరవీరుల స్థూపానికి నివాళులర్పించారు. అక్కడి నుండి గన్నారం గ్రామ స్వాగత తోరణం వద్ద తల్లి తెలంగాణ, శివాజీ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఇందల్‌వాయి మండల కేంద్రంలోని టోల్ ప్లాజా వద్ద నియోజకవర్గం లోని ఏడు మండలాలకు చెందిన నాయకులు చేరుకున్నారు. క్రేన్ సహకారం తో భారీ గజమాలతో ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్‌ను సన్మానించారు. అనంతరం ఇందల్‌వాయి సాయి బాబా దేవాలయంలో కార్యకర్తలతో కలిసి ప్రత్యేక పూజలు చేశారు. భారీ వాహన శ్రేణితో నిజామాబాద్ జిల్లాకు బయలుదేరిన మార్గమధ్యంలో డిచ్‌పల్లి మండల కేంద్రంలో తెలంగాణతల్లి, డాక్టర్ అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. డిచ్ పల్లి మండలం లోని బర్ధిపూర్ గ్రామపంచాయతీ పరిధిలోని మాధవ నగర్ సాయిబాబా ఆలయంలో కార్యకర్తలతో కలిసి ప్రత్యేక పూజలు చేశారు. భారీ వాహన శ్రేణితో నిజామాబాద్ జిల్లాకు బయలుదేరిన మార్గ మధ్యంలో అడుగడుగునా బాజిరెడ్డి గోవర్ధన్ కు బ్రహ్మరథం పట్టారు.



తెలంగాణ తల్లి విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే

కార్యక్రమంలో జిల్లా యువ నాయకులు, జిల్లా ఒలంపిక్ ఉపాధ్యక్షులు, ధర్పల్లి జడ్పీటీసి, బాజిరెడ్డి జగన్మోహన్, జిల్లా ఒలంపిక్ అధ్యక్షులు నూడా చైర్మన్ ఈగ సంజీవరెడ్డి , ఉమ్మడి జిల్లాల డిసిఎంఎస్ చైర్మన్ సాంబారి మోహన్, ఎంపీపీ బాదావత్ రమేష్ నాయక్, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు చిలువెరి గంగా దాస్,చింత శ్రీనివాస్ రెడ్డి, పాశం కుమార్, అరటి రఘు, శక్కరి కొండ కృష్ణ, దర్పల్లి యువ నాయకులు మోహమ్మద్ నజీర్,కో ఆప్షన్ సభ్యులు షేక్ నయీమ్, షేక్ హుస్సేన్,బుల్లెట్ అక్బర్ ఖాన్,సొసైటి చైర్మన్లు చింతలపల్లి గోవర్ధన్ రెడ్డి, గజవాడ జైపాల్, తారాచంద్ నాయక్, లోలం సత్యనారాయణ, మోహమ్మద్ యూసుఫ్, అమీర్ ఖాన్, ఎంపిటిసి ఫోరం అధ్యక్షులు సాయిలు, మారంపల్లి సుధాకర్, చింతల దాస్, ఎంపీపీలు, జడ్పీటిసిలు, వైస్ ఎంపీపీలు, ఎంపిటిసిలు, సర్పంచులు, ఉపసర్పంచులు, సొసైటీ చైర్మన్లు, మండల అధ్యక్షులు, పార్టీ అన్ని అనుబంధ సంఘాల నాయకులు, ప్రజలు, అభిమానులు పాల్గొన్నారు.

# సోయాబీన్ పంటలు పరిశీలన

**నవతెలంగాణ-ఏర్గట్ల**

మండలంలోని దోంచంద గ్రామంలో బుధవారం వ్యవసాయాధికారి అబ్దుల్ మాలిక్ సోయా పంటలను పరిశీలించారు. పంటకు తెగులు సోకితే నివారణ చర్యల గురించి ప్రజలకు వివరించారు.

**సోయాబీన్ లో కాండపు ఈగ,పెంకు పురుగు నివారణ:-**

సోయాబీస్ లో కాండపు ఈగ మరియు పెంకు పురుగు నివారణకు క్లోరాంట్రానిలిప్రోల్ లామ్డా సైహాలో త్రిన్ 0.4 మి.లీ. మందును లీటరు నీటిలో కలిపి పిచికారి చేయాలన్నారు.

**పల్లాకు తెగులు నివారణ చర్యలు:-**

సోయాబీన్‌లో పల్లాకు తెగులు (తెల్ల దోమ ఆశించడం వల్ల ఆకులకు పసుపు రంగు మచ్చలు ఏర్పడడం) నివారణకు పసుపు రంగు జిగురు అట్టలు ఎకరానికి 10 చొప్పున అమర్చుకోవాలన్నారు. అవసరాన్ని బట్టి అసిఫేట్ 1.5 గ్రా. (లేదా) అసిటామిప్రిడ్ 0.3 గ్రా. (లేదా) అసిటామిప్రిడ్ ం బైఫెంత్రిన్ 1.25 గ్రా. ను లీటరు నీటికి కలిపి పిచికారి చేసుకోవాలని తెలిపారు.



పంటలను పరిశీలిస్తున్న మండల వ్యవసాయాధికారి

**కాండపు కుళ్ళు నివారణ కోసం:-**

సోయాబీన్‌లో కాండపు కుళ్ళు నివారణకు కాపర్ ఆక్సీ క్లోరైడ్ 3 గ్రా. లీటరు నీటికి చొప్పున కలిపి మొక్క మొదలు తడిచే విధంగా పోసుకోవాలి (లేదా) ట్రైఫ్లాక్సిస్ట్రోబిన్ ం టెబుకొనజోల్ 0.4 గ్రా. లీటరు నీటికి కలిపి పిచికారి చేసుకోవాలని అన్నారు.

**సోయాబీన్ ఆకులపై వలయాలు ఏర్పడి అకస్మాత్తుగా మొక్క చనిపోయినట్లైతే:-**

సోయాబీన్ పంటలో ఆకులపై వలయాలు లేత ఆకుపచ్చ రంగు నుండి పసుపు రంగులోకి మారి క్రమంగా ఆకులు ఎండిపోయి మొక్కలు అకస్మాత్తుగా ఎండిపోయి చనిపోవడం (సడెన్ డెత్ సింక్రోమ్) గమనించినట్లైతే, అదే విధంగా ఈ తెగులు లక్షణాలు మిగతా మొక్కలకు వ్యాప్తి చెందకుండా నివారణకు క్లోరోథలోనిల్ అనే మందును 2.5 మి.లీ. లీటరు నీటికి కలిపి పిచికారి చేసుకోవాలని అబ్దుల్ మాలిక్ తెలిపారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ శాఖ అధికారి అబ్దుల్ మాలిక్, ఏఈఓ సాయి సచిన్, తాళ్ళ రాంపూర్ పీఏసీఎస్ చైర్మన్ పెద్దకాపుల శ్రీనివాస రెడ్డి, రైతుబంధు గ్రామ అధ్యక్షుడు నాగిరెడ్డి చంద్రశేఖర్, రైతులు రవి, రాజశేఖర్, రాజేందర్, హన్మంత్ రెడ్డి , రైతులు పాల్గొన్నారు.

## వికలాంగులకు పెంచిన పెన్షన్ పంపిణీ



పింఛన్ పంపిణీ చేస్తున్న సర్పంచ్

**నవతెలంగాణ-మాచారెడ్డి**

మండలంలోని లక్ష్మీరావులపల్లెలో వికలాంగులకు ముఖ్యమంత్రి కేసీఆర్ పెంచిన రూ.4,016 పెన్షన్ డబ్బులను గ్రామంలోని వికలాంగులకు సర్పంచ్ నవీన్ కుమార్ బుధవారం పంపిణీ చేశారు. గతంలో కంటే వెయ్యి రూపాయల పెన్షన్ పెంచడం పట్ల ఈ సందర్భంగా ముఖ్యమంత్రి కేసీఆర్‌కు, ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్‌కు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ నవీన్ రెడ్డి పాల్గొన్నారు.

# చంద్రయాన్ విజయవంతం.. గర్వకారణం

**నవతెలంగాణ-ఆర్మూర్/కమ్మర్‌పల్లి**

భారతీయ అంతరిక్ష పరిశోధన సంస్థ(ఇస్రో) చేపట్టిన చంద్రయాన్ యాత్ర కార్యక్రమం విజయవంతం కావాలని కోరుతూ బుధవారం బిజెపి ఆధ్వర్యంలో ఆలూర్ రోడ్డు వద్ద దార్ల ఆంజనేయ స్వామి దేవాలయంలో ప్రార్థనలు నిర్వహించారు. ఇస్రో చేపట్టినటువంటి చంద్రయాన్ 3 కార్యక్రమం విజయవంతం అయితే చంద్రుడిపై భారత మువ్వన్నెల జెండా ఎగిరి ప్రపంచంలోనే అగ్రగామిగా నిలుస్తుందని అన్నారు. గర్వకారణం అయిన కార్యాన్ని సాధించిన దేశంగా ప్రపంచ దేశాల్లో ఒక దేశంగా చరిత్ర సృష్టిస్తుందని ఈ సందర్భంగా నాయకులు అన్నారు. కార్యక్రమంలో మహారాష్ట్ర వనీ శాసనసభ్యులు సంజీవరెడ్డి బాబురావు, బిజెపి ఆదిలాబాద్ జిల్లా ఇంచార్జ్ అల్జాపూర్ శ్రీనివాస్, బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి జెస్సు అనిల్ కుమార్, ఓబిసి మోర్చా జిల్లా అధ్యక్షులు యామాద్రి భాస్కర్, కార్యవర్గ సభ్యులు కృష్ణ గౌడ్, బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు విజయానంద్, పట్టణ ఉపాధ్యక్షులు మీసాల రాజేశ్వర్, పాన్ శీను, మత్స్య సెల్ కన్వీనర్ భవాని పోశెట్టి తదితరులు పాల్గొన్నారు.

**కమ్మర్‌పల్లి:** చంద్రయాన్-3 ప్రయోగం విజయవంతం కావాలని కాంక్షిస్తూ మండల కేంద్రంలో గ్రామ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో యువకులు స్థానిక కసిర్ హనుమాన్ ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. చంద్రయాన్-3 రాకెట్ దక్షిణ ధృవంపై క్షేమంగా దిగి ప్రయోగం విజయవంతం కావాలని ప్రార్థించారు. ఈ సందర్భంగా పలువురు యువకులు మాట్లాడుతూ... చంద్రయాన్-3 జాబిల్లిపై అడుగుపెట్టే క్షణం కోసం యావత్ భారతదేశం ఎదురుచూస్తుందని పేర్కొన్నారు. చంద్రయాన్-3 విజయవంతంతో ఈరోజు సువర్ణ అక్షరాలతో లిఖించదగ్గ రోజని తెలిపారు. చంద్రయాన్-3 విజయవంతం ద్వారా భారత శక్తి, సామర్థ్యం ప్రపంచ దేశాలకు తెలిసి వస్తుందని, ఇది మనకెంతో గర్వకారణమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా జాతీయ పతాకాన్ని ప్రదర్శిస్తూ నినాదాలు చేశారు.

## పద్మశాలి కుల సంఘ భవన నిర్మాణానికి భూమిపూజ

**నవతెలంగాణ-కమ్మర్‌పల్లి**



భూమిపూజ చేస్తున్న ప్రజాప్రతినిధి

మండలంలోని కోనాపూర్‌లో శ్రీ మార్కం డేయ పద్మశాలి కుల సంఘ భవన నిర్మాణానికి బుధవారం భూమిపూజ చేశారు. రాష్ట్ర రోడ్లు భవనాలు, గృహ నిర్మాణ, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి పద్మశాలి సంఘ భవనానికి రూ.4 లక్షలు మంజూరు చేశారు. ఈ భవన నిర్మాణానికి జడ్పీటిసి సభ్యురాలు పెరుమాండ్ల రాధా రాజా గౌడ్, సర్పంచ్ దయ్య దేవయ్య పూజా కార్యక్రమాలు నిర్వహించి, భూమి పూజ చేసి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా పద్మశాలి సంఘ సభ్యులు మాట్లాడుతూ... కుల బాంధవులు సమావేశం నిర్వహించుకోవడానికి సంఘ భవనం అవసరమని, నిధులు మంజూరు చేయాలని కోరిన వెంటనే మంజూరు చేసి సహకరించిన మంత్రి ప్రశాంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ బడాల రమేష్ రెడ్డి, ఉప సర్పంచ్ జలంధర్, ఎంపీటీసీ సభ్యుడు గూగులోతు గంగాధర్, గ్రామ కమిటీ సభ్యులు, పద్మశాలి సంఘం అధ్యక్షులు గంగుల లక్ష్మీనారాయణ, గౌరవ అధ్యక్షుడు చిలివేరి లక్ష్మీనారాయణ, కార్యవర్గ సభ్యులు, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## 29 చలో హైదరాబాద్ పోస్టర్ల ఆవిష్కరణ

**నవతెలంగాణ-డిచ్‌పల్లి**

ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ, గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యల పరిష్కారానికి ఈనెల 29న చలో హైదరాబాద్‌లో నిర్వహిస్తున్నట్టు ఐఎఫ్‌టీయూ జిల్లా సెక్రెటరీ జేపీ గంగాధర్ తెలిపారు. బుధవారం మండలం లోని మెంట్రాజ్ పల్లి గ్రామంలో చలో హైదరాబాద్ పోస్టర్లను ఆవిష్కరించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల కార్మిక వ్యతిరేక విధానాల కు నిరసనగా హైదరాబాద్ లోని ఇంద్ర పార్కు వద్ద జరిగే మహా ధర్నాలలో గ్రామ పంచాయితీ కార్మికులు, బీడీ కార్మికులు పాల్గొనాలని కోరారు. కార్యక్రమంలో ఎం.సుప్రియ, గంగవ్వ, పాండు, సాయిలు, దావీద్, తదితరులు పాల్గొన్నారు.

## ఓబిసి మోర్చా మండల కన్వీనర్‌గా గంగోని రాము

**నవతెలంగాణ-నవీపేట్**

ఓబీసీ మోర్చా మండల కన్వీనర్‌గా గంగోని రాముకు బుధవారం పండరీపూర్ ఎమ్మెల్యే సమాధాన్ మహాదేవ్ ఔతాడే, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మోహన్ రెడ్డి, మేడిపాటి ప్రకాష్ రెడ్డి చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందించారు. మండల అధ్యక్షులు సరిన్ పార్టీ నాయకులకు రాము కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ అభివృద్ధికి శాయ శక్తుల కృషి చేస్తానని అన్నారు.

# కీటక జనిత వ్యాధులపై అవగాహన

**నవతెలంగాణ-ఆర్మూర్**



మాట్లాడుతున్న పట్టణ ఆరోగ్య పర్యవేక్షకులు చంద్రశేఖర్

కీటక జనిత వ్యాధుల నివారణ అవగాహన కార్యక్రమ పట్టణంలోని బాలుర ఉన్నత పాఠశాలలో బుధవారం నిర్వహించారు. పట్టణ ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో వర్షాకాంలో దోమల వల్ల వచ్చే వ్యాధులు డెంగీ, మలేరియా, ఫైలేరియా, చికెన్ గునియా, మెదడువాపు, ఇతర అంటు వ్యాధుల గురించి అవగాహన కల్పించారు. వర్షాకాలంలో మన ఇంటి చుట్టూ పరిసరాల్లో నీటి నిల్వలు ఏర్పడి అందులో దోమలు వృద్ధి చెంది వ్యాధులు సంభవిస్తాయని అన్నారు. ఇంటి పరిసరాలలో పాత బకెట్లు, కూలర్లు, కొబ్బరి బొండాలు, పాడైన వస్తువులన్నింటినీ ఎప్పటికప్పుడు తొలగించుకుంటూ నీటి నిల్వలు లేకుండా చూసుకోవాలని తెలిపారు. దోమతెరలను, మస్కిటో కాయిల్స్ వాడాలని పట్టణ ఆరోగ్య పర్యవేక్షకుడు చంద్రశేఖర్ అన్నారు. కార్యక్రమంలో బాలుర ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కవిత, పట్టణ వైద్యాధికారిని డాక్టర్ స్రవంతి, హెల్త్ అసిస్టెంట్ ఆనంద్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే బాజిరెడ్డికి శుభాకాంక్షల వెల్లువ



పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలుపుతున్న నాయకులు

**నవతెలంగాణ-డిచ్‌పల్లి**

రాంపూర్ సహకార సొసైటీ చైర్మన్ తారాచంద్ నాయక్, డిచ్ పల్లి మాజీ వైస్ ఎంపీపీ పూర్యానాయక్ మరికొంతమంది కలిసి హైదరాబాద్ లోని ఆర్టీసీ చైర్మన్ నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ నివాస గృహంలో మంగళవారం రాత్రి మర్యాద పూర్వకంగా కలిసి పూలబొకేను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిజామాబాద్ రూరల్ నియోజకవర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్యేగా ముడవసారి బరిలోకి ఉంటారని ముఖ్యమంత్రి కేసీఆర్ ఇదివరకే ప్రకటించడంతో ఎమ్మెల్యేను కలిసి శుభాకాంక్షలు తెలిపామన్నారు. రాబోవు ఎన్నికల్లో రూరల్ నుండి భారీ మెజారిటీతో విజయం సాధిస్తారని, రూరల్‌లో కోట్ల రూపాయలతో అభివృద్ధి చేసిన ఘనత ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ కు దక్కుతుందని వారు పేర్కొన్నారు. వారి వేంట బాగారెడ్డి, బొబ్బిలి నర్సయ్య ఉన్నారు.

# కండ్లకలకపై విద్యార్థులకు అవగాహన

**నవతెలంగాణ-డిచ్‌పల్లి**



అవగాహక కల్పిస్తున్న వైద్యులు

మండలంలోని ధర్మారం (బి) లోని సాంఘిక సంక్షేమ గురుకులంలో కండ్ల కలక రాకుండా తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్తల పై జిల్లా ఆయుష్ మెడికల్ అధికారి డాక్టర్.కె.లక్ష్మణ్ రావు బుధవారం అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కళ్ల కలక రాకుండా ముందు జాగ్రతగా మాత్రలు వేసుకోవాలని సూచించారు. ప్రతీరోజు ఆరు మాత్రల చొప్పున ఏ సమయంలోనైనా వేసుకోవాలన్నారు. మాత్రలు వేసుకున్న తరువాత గంట వరకు ఆహార పదార్థాలు, నీరు తాగకూడదని విద్యార్థులకు తెలిపారు. వైరస్‌తో వచ్చే ఈ కళ్ల కలకకు ఆయూష్ మాత్రలు చాలా బాగా పనిచేస్తాయని తెలిపారు. దీనితో పాటుగా వ్యక్తిగత పరిశుభ్రత ముఖ్యమని, ప్రతి ఒక్కరూ పలు జాగ్రత్తలు తీసుకుంటు ఉండాలని సూచించారు. కార్యక్రమంలో పాఠశాల, కళాశాల ప్రిన్సిపల్ సంగీత, అధ్యాపకులు, ఉపాధ్యాయులు, పార్మసిస్ట్ ఆర్, ఉమాపతి తదితరులు పాల్గొన్నారు.

# నిరుద్యోగభృతిని వెంటనే అందించాలి

- **బీజేవైఎం ఆధ్వర్యంలో రాస్తారోకో**

**నవతెలంగాణ-భీంగల్/నవీపేట్/ఆర్మూర్**



భీంగల్ : రాస్తారోకో చేస్తున్న నాయకులు

సీఎంకేసీఆర్ రాష్ట్రంలో నిరుద్యోగులకు ఇచ్చిన మాట ప్రకారం నిరుద్యోగభృతిని వెంటనే అందించాలని బిజేవైయం ఆధ్వర్యంలో బుధవారం పట్టణకేంద్రంలోని సుమంగళి చౌరస్తావద్ద రాస్తారోకో నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు ముందు సీఎం కేసీఆర్ 2 లక్షల ఉద్యోగాలను కల్పించి, నిరుద్యోగులకు భృతిని అందిస్తానని చెప్పి అధికారం చేపట్టిన తర్వత వాటిని విస్మరించారన్నారు. హమీలన్నిటిని నెరవేర్చాలని లేని పక్షంలో పెద్దఎత్తున నిరసనలు చేపడతామని నాయకులు తెలిపారు. అంతకు ముందు బడా భీంగల్ చౌరస్తానుండి ర్యాలీగా వెళ్లి రాస్తారెకోలో కూర్చున్నారు. ఈసందర్భంగా పోలీసులు వారిని స్టేషన్‌కు తరలించారు. కార్యమంలో బిజెపి, బిజేవైయం నాయకులు పాల్గొన్నారు.

**నవీపేట్:** బీజేవైఎం ఆధ్వర్యంలో మండల కేంద్రంలో బుధవారం రాస్తారోకో నిర్వహించారు. సీఎం కేసీఆర్ ఎన్నికల హామీల్లో భాగంగా నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి 3016 ఇస్తానని హామీ ఇచ్చి మర్చిపోయారని, వెంటనే నిరుద్యోగ భృతిని అమలు చేయాలని అన్నారు. లేనియెడల పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షులు పిల్లి శ్రీకాంత్, మండల అధ్యక్షులు భాను గౌడ్, కన్వీనర్ బండారి రాజశేఖర్, బిట్టు తదితరులు ఉన్నారు.

**ఆర్మూర్ :** బీజేవైఎం పట్టణ, మండలశాఖ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా బుధవారం పట్టణంలోని కెనాల్ బ్రిడ్జి మీద రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి మందుల బాలకృష్ణ మాట్లాడుతూ.. నీళ్లు, నిధులు, నియామకాలు ప్రధాన ఎజెండాగా సాధించుకున్న తెలంగాణలో 9 సంవత్సరాలు గడిచిన ఇప్పటికి కూడా 2 లక్షల నోటిఫికేషన్లు ఇవ్వలేదని అన్నారు. 3016 నిరుద్యోగ భృతి, ఫీజు రియంబర్స్మెంట్ అమలు చేయకపోవడం కేసీఆర్ నియంతృత పాలనకు వ్యతిరేకంగా రాస్తారోకో నిర్వహించామన్నారు. 3016 నిరుద్యోగ భృతి, ఉద్యోగ నోటిఫికేషన్ ఫీజు రియంబర్స్మెంట్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో అసెంబ్లీ ముట్టడికి కూడా సిద్ధమని తెలిపారు. కార్యక్రమంలో బీజేవైఎం పట్టణ అధ్యక్షులు కలిగొట ప్రశాంత్ మండల అధ్యక్షులు నరేష్ చారి ప్రధాన కార్యదర్శిలు ఉదయ గౌడ్, సతీష్ బబ్లూ పసుపుల సాయికుమార్, ఉపాధ్యక్షులు పండరి, అక్షయ్, పెద్దోళ్ల భరత్, ఖాందేశ్, ప్రశాంత్, లక్కీ, రాము, తదితరులు పాల్గొన్నారు.

## బాల్కొండ అసెంబ్లీ ఎన్ఎస్‌యుఐ అధ్యక్షుడిగా అరుగుల అక్షయ్

**నవతెలంగాణ-కంఠేశ్వర్**



బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఈరవత్రి అనిల్ సూచన మేరకు, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు మానాల మోహన్‌రెడ్డి బాల్కొండ అసెంబ్లీ నియోజకవర్గ ఎన్ఎస్‌యుఐ అధ్యక్షుడిగా అరుగుల అక్షయ్‌ని నియమించినట్టు బుధవారం తెలిపారు. తననియామకానికి కృషిచేసిన రాష్ట్ర, జిల్లా నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. నియోజకవర్గంలో ఎన్ఎస్‌యుఐ బలోపేతానికి కృషి చేయడంతో పాటు విద్యారంగ సమస్యల కోసం నిరంతరం పోరాటం చేస్తామని అలాగే రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం కోసం తమవంతు పాత్ర పోషిస్తామని తెలిపారు.